నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి: 3   సంచిక: 197   సోమవారం, 11 నవంబర్, 2024   పేజీలు - 8   వెల : 3/-




## కార్ల కంటైనర్‌లో మంటలు



- 8 కొత్త కార్లు బుగ్గి
- సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బైపాస్ రోడ్డులో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.
- కార్లను తరలిస్తున్న కంటైనర్‌లో మంటలు చెలరేగాయి
- ముంబై నుంచి హైదరాబాద్‌కు కార్లను రవాణా చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది

కార్లను తరలిస్తున్న కంటైనర్‌లో మంటలు చెలరేగాయి. 8 కార్లు మంటల్లో కాలి బూడిదయ్యాయి. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సమీపంలోని రంజోల్ వద్ద ఆదివారం (నవంబర్ 10) ఉదయం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం కారణంగా ముంబై–హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. అగ్నికి ఆహుతైన కార్లలో 4 నెక్సాన్ వాహనాలు ఉన్నాయి. అన్నీ విలువైన కార్లేనని తెలుస్తోంది. రూ. 2 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. టాటా కంపెనీకి చెందిన కార్లను ముంబై నుంచి హైదరాబాద్ షోరూమ్‌కు తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## పాడి రైతులకు శుభవార్త

- రూ.50 కోట్లు విడుదల
- త్వరలో అకౌంట్లలోకి డబ్బులు
- విజయ డెయిరీ పెండింగ్ బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేసింది.
- చాలా మంది రైతులు విజయ డెయిరీకి పాలు విక్రయిస్తుండగా.. కొన్ని నెలలుగా చెల్లింపులు ఆగిపోయాయి.
- ఈ నేపథ్యంలో ముందుగా ఓ నెల బకాయిలు రూ.50.65 కోట్లను విడుదల చేసింది.



## పాలమూరుని అభివృద్ధి చేసుకోనివ్వండి

- కేసీఆర్ హయాంలో పాలమూరుకు పరిశ్రమలు, ప్రాజెక్టులు రాలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు.
- పాలమూరులో ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
- మక్తల్, నారాయణ్ పేట్, కొడంగల్ ప్రాంతాలకు కృష్ణా జలాలు తీసుకు వస్తామని స్పష్టం చేశారు.

కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు పార్లమెంట్‌కు పంపింతే.. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ మహబూబ్ నగర్‌కు ఏం చేశారు? అని సీమర్ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కాలేదని, పరిశ్రమలు రాలేదని వాపోయారు. ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంతో వలసలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెలా జిల్లా ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తున్నారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.



మహబూబ్‌నగర్, నవంబర్ 10: పాలమూరు అభివృద్ధిని అడ్డుకోవాలని కొందరు చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పాలనలోనైనా పాలమూరును అభివృద్ధి చేసుకోనివ్వండంటూ ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. ఈ జిల్లా 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక సీఎంను ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పాలమూరు రుణం తీర్చుకుంటామని స్పష్టం చేశారు.

## హైదరాబాద్ వాసులకు అలర్ట్

- మంచినీటి సరఫరాకు అంతరాయం
- ఈ ఏరియాల్లోనే నీటి సరఫరా నిలిపివేత
- మంజీరా ఫేజ్-2 పైపుల మరమ్మతులు దృష్ట్యా 24 గంటల పాటు నీటి సరఫరా నిలిచిపోనుంది
- ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోనున్నట్లు జలమండలి అధికారులు వెల్లడించారు.



## 2025 సెలవుల జాబితా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

- 27 సెలవు దినాలు, మరో ఐదు ఆప్షన్ హాలిడేస్ వాడుకునే వీలు
- 4 పండుగలకు లాంగ్ వీకెండ్



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు అలర్ట్. వచ్చే సంవత్సరానికి సంబంధించి హాలిడే కేలండర్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఈ మేరకు శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2025 ఫిబ్రవరిలో రెండో శనివారం మినహా.. మిగతా అన్ని నెలల్లో ఆదివారాలు, రెండో శనివారాలు సెలవు దినంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. జనవరి 1న సెలవు దినంగా ప్రకటించడంతో.. ఫిబ్రవరి రెండో శనివారం వర్కింగ్ డే అని వెల్లడించింది. సంక్రాంతి, హెూలీ, ఈద్, దసరా, దీపావళి, క్రిస్మస్ లాంటి పండుగలతోపాటు.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లాంగ్ వీకెండ్ రానుంది. ఈ పండుగలు శుక్రవారం లేదా సోమవారాల్లో వస్తుంటడమే దీనికి కారణం. రిపబ్లిక్ డే, ఉగాది, శ్రీరామనవమి, మొహార్రం ఆదివారం రోజున వస్తున్నాయి. కింద పేర్కొన్న సెలవు దినాలతోపాటు గరిష్టంగా 5 ఆప్షనల్ హాలిడేస్ కూడా తీసుకునే వీలుంది.

## కురుమూర్తి స్వామి సేవలో సీఎం రేవంత్

- రూ.110 కోట్లతో ఆలయ ఘాట్ రోడ్డు పనులకు సీఎం శంకుస్థాపన
- చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్‌లోని కురుమూర్తి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు



## కార్తీక మాసం ఎఫెక్ట్

- యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు
- స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం
- ప్రధానాలయంలో స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు.
- ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు.



తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కార్తీక మాసం ప్రారంభం కావటంతో భక్తుల రద్దీతో ఆలయం కిటకిటలాడుతోంది. కార్తీక మాసం, ఆదివారం సెలవు రోజు కలసిరావటంతో తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీ కారణంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలు భక్త జనసంద్రంగా మారాయి.

## తెలంగాణ వెదర్ రిపోర్టు

- రెండ్రోజుల పాటు పొడి వాతావరణం
- ఆ తర్వాత వర్షాలకు ఛాన్స్
- రెండ్రోజుల తర్వాత రాష్ట్రంలో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే

- మన సమాచారం గోప్యంగా ఉంటుందా..?
- మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ
- తెలంగాణలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే చారిత్రాత్మకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
- 87 వేల మంది ఎన్యుమరేటర్లతో ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు
- హైదరాబాద్‌లో కొన్నిచోట్ల సర్వేకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఇది సరైంది కాదని అన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జిన్నారం గడ్డపోతారం,వాస్తవ తెలంగాణ న్యూస్ : జిన్నారం మండలంలోని చెట్లపోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-10 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉ పాధ్యాయులను పూర్వ విద్యార్థులు సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ శాలువాతో సన్మానించారు. స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. నాటి విద్యాబోధనతోనే నేడు ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందని గురువర్యులను కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉ ందని తెలిపారు. 14 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరూ కలవడం తమకెంతో సంతోషంగా ఉందని విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వమని ఉపాధ్యాయులు అన్నారు. నేటితో అంతం కాకుండా ప్రతినిత్యం ఈ స్నేహం పూర్వ సమ్మేళనం ఉ ండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు హనుమంత్ రావు, పెంచలయ్య,అనిత,సువర్ణ, రత్న కిషోరి, పార్వతి, జయశ్రీ, పరిమళ,సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం:- ఎంపీ ఈటల రాజేందర్

**– ది నైబరహుడ్ కమ్యూనిటీలో క్రీడా పోటీలు ప్రారంభించిన ఎంపీ ఈటల**





మేడ్చల్ వాస్తవ తెలంగాణ. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిదిలోని ది నైబర్ హుడ్ గేటెడ్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10వ వార్షిక క్రీడా పోటీలను ఎంపి ఈటల రాజేందర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ఉదయం లేచినప్పటినుంచి కెరీర్‌కోసం ఉరుకుల పరుగులే. దీని వల్ల ఒత్తిడి సహజంగానే కలుగుతుంది. అయితే ఈ ఒత్తిడి నుండి బయట పడేందుకు ఇలాంటి క్రీడలు ఉ పయోగ పడతాయన్నారు. తను ఆరోగ్య ఉండటమే కాకుండా తన తోటి వారు కూడా ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో నైబర్ హుడ్ కమ్యూనిటీ వారు గత 10 సంవత్సరాలుగా ఇలాంటి క్రీడా పోటీలు చేపట్టడం మంచి ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా భాజపా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, కమ్యూనిటీ సభ్యులు మహేష్ రాజు, సందీప్, అభిషేక్, హేమా శంకర్, పాపారావు, శరద్దీ, బాబు రావు, రామ్ సుభ, కె.నాగరాజు, రవికాంత్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# బండారు హాస్పిటల్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన కార్పొరేటర్




కూకట్ పల్లీ నవంబర్ 10 (వాస్తవ తెలంగాణ ) శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ కాలనీలో బండారు హాస్పిటల్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ నీ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ రంగారావు మాట్లాడుతూ ఈరోజుల్లో గుండె పోటుకు చాలామంది గురికావడం పెద్దవాళ్ళకే కాకుండా తక్కువ వయస్సు ఉన్న వాళ్ళకి కూడా గుండెకు సంబంధించిన వ్యాధులు రావడం జరుగుతుందని ఈ బండారు హాస్పిటల్ వారు ఇక్కడ గుండెకు సంబంధించిన డాక్టర్ అయ్యుండడం ఇక్కడ ప్రారంభించినందుకు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ కమర్షియల్ కాకుండా పేషెంట్స్ కి వీలైనంత తక్కువ చార్జీలతో ట్రీట్మెంట్ చేసే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారు హాస్పిటల్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సదర్ ఉత్సవాలు

**– ముఖ్య అతిథి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: శనివారం రాత్రి గుమ్మడిదలలో యాదవ సంఘం యువకులు ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ప్రత్యేక వేదిక వద్ద ఏర్పాటుచేసిన శ్రీకృష్ణుడు విగ్రహం జ్యోతి ప్రజ్వలన చేసి సదర్ ఉత్సవాలను ప్రారంభించినారు ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతు సదర్ ఉత్సవాలు యాదవుల ఐక్యతను చాటుతాయని తెలిపారు. యాదవులు నమ్మకానికి నిదర్శనం ఒకే మాట మీద ఉంటారని, పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్న యాదవ సోదరులు పశువుల సంతతి పెరగడానికి దున్నపోతులను పవిత్రంగా చూడడం ఈ సదర్ సమ్మేళన ప్రత్యేకత అన్నారు. సదర్ ఉత్సవాల సందర్భంగ ఏర్పాటుచేసిన విన్యాసాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుచరణ్ స్వామికి జన్మదిన శుభాకాంక్షలు వెలువ



కూకట్ పల్లి నవంబర్ 10 (వాస్తవ తెలంగాణ ) భోజరాజు గురుచరణ్ కత్తి స్వామి పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో ఆదివారం ఉ దయం 10 గంటలకు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి పూజా కార్యక్రమం, మధ్యాహ్నం అన్నప్రసాద్ కార్యక్రమాలను నిర్వహించారు, ఈ సందర్భంగా వారి సన్నిదాన స్వాములు తెల్ల హరికృష్ణ గురు స్వామి, రాహుల్ ప్రదీప్ గురు స్వామి, క్రాంతి కుమార్ గధ స్వామి, రాజు కన్ని స్వామి గురుచరణ్ కత్తి స్వామిని శాలువతో సత్కరించి పూలమాలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ అయ్యప్ప స్వామి కృపా కటాక్షకాలు ఎల్లవేళలా మీపై ఉండాలని కోరుకున్నారు.

# ఏ ఐ టీ యు,సి పి ఐ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి. సమావేశం



కూకట్ పల్లీ నవంబర్ 10(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ శ్రీ శ్రీ నగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద మండల సిపిఐ కార్యదర్శి జి కృష్ణ అధ్యక్షతన భవన నిర్మాణ కార్మిక సంఘం విస్తృత సమావేశం నిర్వహించరు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. నాగప్ప పరమేష్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షులు వి హరినాధరావు, భవాని కార్మిక సంఘం ఏఐటియుసి (అనుబంధం) అధ్యక్షులు బాలాజీ పాల్గొనరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ మండలి నుండి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ప్రతి ఒక్కరు తీసుకోవాలని, యూనియన్ సభ్యత్వం కూడా తీసుకోవాలని ఐక్యమైత్యంతో కలిసిమెలిసి కార్మికులకు ఏ విధమైనటువంటి సమస్యలు వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ప్రతినెల క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. కూకట్ పల్లీ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులుగా జి కృష్ణ, ఒఅధ్యక్షులుగా కే . మనోజ్ చారి, ప్రధాన కార్యదర్శి ఎం దావీద్, వైస్ ప్రెసిడెంట్ జి రాములు, జాయింట్ సెక్రెటరీ పెంటయ్య, కోశాధికారి గంగన్న, ఆర్గనైజర్ కే కృష్ణ చారి మరియు కమిటీ మెంబర్లుగా ఎండి హైమద్, మొగులయ్య, నటరాజ్, చంద్రమ్మ, మాధవి, లక్ష్మి , ఉమారాణి, లక్ష్మీ. డోలే, నారాయణ లను ఎన్నుకోవడం జరిగింది

# మంచినీటి సౌకర్యాన్ని ప్రారంభించిన కార్పొరేటర్



అర్సీపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం డివిజన్ సాయి జ్యోతి నగర్ కాలనీలో రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పా నగేష్ సొంత నిధులతో మంజీరా పైప్ లైన్ ను ఆదివారం ప్రారంభించారు. కాలనీలో మంచినీటి సౌకర్యాన్ని ప్రారంభించడంతో స్థానిక కాలనీవాసులు కార్పొరేటర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజనర్సింహ, మురళీధర్ రెడ్డి, పెంటయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన అండగా ఉండలి ఎమ్మెల్యే కృష్ణారావు .



కూకట్ పల్లీ నవంబర్ 10(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణారావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేటర్లు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా నిధులు ఎక్కడైనా కొరత ఉంటే వెంటనే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని నిధులు కేటాయించి ఆ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. అలాగే ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పనులను ఎండగట్టాలన ప్రజలకు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులూ వచ్చిన అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు ,సభియ గౌసుద్దిన్,మందడి శ్రీనివాసరావు , మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ ,మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు , తూము శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు...

# ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యం లో బిజేపీ లోకి భారీగా చేరికలు



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీకి సంబంధించిన 25 మంది కాంగ్రెస్ మరియు టిఆర్ఎస్ పార్టీకి సంబంధించినా వివిధ హోదాలలో పనిచేసిన నాయకులు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు శ్రీ విక్రం రెడ్డి మరియు నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి , బిజ్జ శ్రీనివాస్ గౌడ్ మరియు నాగారం మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి మరియు బిజెపి నాయకులు పోతాం శెట్టి వెంకటేశ్వర రావు,జూపల్లి నరేష్ , చారి పాల్గొనడం జరిగింది.

# చాకరి మెట్ల సహకార ఆంజనేయస్వామి దేవస్థానంలో ఘనంగా కార్తిక దీపోత్సవం

**– నమ్మిన ప్రతి భక్తుడికి సహకారం అందించి సహకార ఆంజనేయ స్వామిగా పేరుగాంచిన స్వామి: ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ**









శివ్వంపేట,వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల గ్రామ పరిధిలోని దట్టమైన అడవి లో గల చాకరి మెట్ల దేవాలయంలో ఆదివారం రాత్రి ఘనంగా సీతారామ ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ ఆవరణలో ఆయల చైర్మన్ ఆంజనేయ శర్మ ఆద్వర్యంలో భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించారు. దీపాలతో ఆలయం కళకళలాడింది. అనంతరం స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించారు. కార్తీక మాస శ్రవణా నక్షత్రం సందర్భంగా దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చైర్మన్ ఆంజనేయ శర్మ మాట్లాడుతు నమ్మిన ప్రతి భక్తులకు సహకారం అందించి సహకారాంజనేయ స్వామిగా పేరుపొందిన దేవాలయం ని తెలిపారు.
ఈ కార్యక్రమం లో దత్తు శర్మ,ప్రభు శర్మ,రామకృష్ణ,ప్రకాష్ చారి ఆలయ పూజారులు భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

# మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**– మీడియా ప్రతినిధులపై దాడులు చేస్తే ఊరుకునేది లేదు**

**– టియుడబ్ల్యూజే దాడుల నిరోధక కమిటీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మేడ్చల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జెకె హరినాథ్**



మేడ్చల్ వాస్తవ తెలంగాణ. నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రిలో న్యూస్ కవరేజ్ చేయడానికి వెళ్లిన విలేఖరిపై సిబ్బంది బౌనర్లను పెట్టి దాడి చేయడం అమానుషం . ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని దాడుల నిరోధక కమిటీ రాష్ట్ర సభ్యుడు జేకే హరినాథ్ డిమాండ్ చేశారు . ఆస్పత్రిలో సరైన ట్రీట్మెంట్ చేయకుండా ఒక ప్రాణం బలైందంటూ బాధితుల ఫిర్యాదు మేరకు వెళ్లిన టీవీ రిపోర్టర్ పై యాజమాన్యం దాడి చేయించడం అమానుష చర్య అని ఆయన అన్నారు . తూతూ మంత్రంగా కేవలం సిబ్బందిపై కేసులు నమోదు చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. నేరుగా యాజమాన్యంపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఆస్పత్రి వర్గాలు సామాన్యులపై, రోగుల అటెండర్ లపై దాడులకు దిగడం ఏంటని వైద్యులు ఉండాల్సిన ఆసుపత్రిలో బౌన్సర్లతో పని ఏంటని ప్రశ్నించారు. సామాన్య ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురి చేసేందుకే ఆస్పత్రి ఆవరణలో నిబంధనలకు విరుద్ధంగా బౌనర్లను నియమించుకోవడం దుర్మార్గమన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి తన పలుకుబడితో ఏం చేసినా నడుస్తుందిలే అనుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. ఆస్పత్రి యాజమాన్యంపై తగిన చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఇటీవల కాలంలో పోలీసులు ఏవో కారణాలు చూపుతూ విలేకరులపై తప్పుడు కేసులు నమోదు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇలాంటివి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# హైదరాబాద్ వాసులకు అలర్ట్

హైదరాబాద్ నగరవాసులకు అలర్ట్. నగరంలో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. మరమ్మతుల దృష్ట్యా రేపు (నవంబర్ 11) ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు జలమండలి అధికారులు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌కు తాగునీరు అందించే మంజీరా ఫేజ్–2 పైపులలో భారీ లీకేజీలను జలమండలి అధికారులు గుర్తించారు. కలబ్‌గూర్ నుంచి పటాన్‌చెరు వరకు ఉన్న 1500 ఎంఎం డయా %ూాజ% పైపుల్లో ఏర్పడిన లీకేజీల వల్ల ఈ ప్రాంతంలో నీటి వృథా భారీగా జరుగుతోందని జలమండలి అధికారులు గుర్తించారు. ఈ లీకేజీల మరమ్మతులు చేసేందుకు జలమండలి అధికారులు ఈ నెల 11న సోమవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు మంగళవారం ఉదయం 6 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. ఈ 24 గంటల పాటు కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోతుందన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ ఒత్తిడితో నీరు వస్తుందని చెప్పారు. ప్రధానంగా ఆర్సీపురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, మదీనాగూడ, మియాపూర్, బీరంగూడ, లింగంపల్లి, గంగారం, అమీన్‌పూర్, ఎర్రగడ్డ, చందానగర్, జగద్గిరిగుట్ట, కేపీహెచ్‌బీ, మూసాపేట తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండబోదని చెప్పారు. ఈ ప్రాంతాల ప్రజలు ముందుగానే నీటిని నిల్వ చేసుకోవాలని జలమండలి అధికారులు సూచించారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రజలు ఈ సమస్యను అర్థం చేసుకుని సహకరించాలని అధికారులు సూచించారు. ఈ లీకేజీలను తొందరగా పరిష్కరించేందుకు జలమండలి శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని అధికారులు తెలిపారు. మరమ్మతులు పూర్తయ్యాక స్థానిక ప్రజలకు నాణ్యమైన నీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇక హైదరాబాద్ నగరవాసుల తాగు నీటి కష్టాలు తీర్చేందుకు రేవంత్ సర్కార్ ప్రణాళికలు రచిస్తోంది. మల్లన్నసాగర్ నుంచి జంట నగరాల (హైదరాబాద్, సికింద్రాబాద్) తాగునీటి అవసరాల కోసం 10 టీఎంసీల గోదావరి జలాలు తరలించేందుకు రెడీ అయింది. జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లకు 5 టీఎంసీల చొప్పున నీటిని మళ్లించనున్నారు. ఈ వారంలోనే టెండరు ప్రక్రియ మొదలు కానున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. రూ.5560 కోట్ల పనికి త్వరలో టెండర్ నోటీసు విడుదల కానున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. నీటి మళ్లింపులో భాగంగా ముందుగా మల్లన్నసాగర్ నుంచి శామీర్‌పేట వద్ద గల ఘనపూర్‌కు నీటిని తరలించనున్నారు.

అక్కడ 10 టీఎంసీల నీటిని శుద్ధి చేసేందుకు అవసరమైన ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ నీటిని నేరుగా హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగించనున్నారు. మిగిలిన 5 టీఎంసీల నీటిని హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాలకు డైవర్ట్ చేయనున్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే

తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతోన్న సంగతి తెలిసిందే. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచార సేకరణకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నారు. ఈనెల 6న సర్వే ప్రారంభం కాగా.. ఈనెల 30 వరకు ఇంటింటికి తిరిగి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేయనున్నారు. తెలంగాణలో మొత్తం 1,17,44,954 కుటుంబాలు ఉండగా.. సర్వే కోసం 87,092 ఎన్యుమరేటర్లను నియమించి సర్వే చేస్తున్నారు. అయితే ఈ సర్వేకు ప్రజల నుంచి సరైన స్పందన రావటం లేదు. కొన్ని అంశాల్లో ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తూ ఎన్యుమరేటర్లను ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు. తమ వివరాలు మీకెందు చెప్పాలని నిలదీస్తున్నారు. బ్యాంకు అకౌంట్, ఆధార్ డీటెయిల్స్ ఎందుకు ఇవ్వాలని నిలదీస్తున్నారు. తమ వివరాలు ఇస్తే వాటిని గోప్యంగా ఉంచుతారనే నమ్మకం ఏంటని ప్రశ్నిస్తున్నారు. దీంతో వారికి సర్దిచెప్పలేక ఎన్యుమరేటర్లు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. చాలా మంది తమ వ్యక్తిగత వివరాలు ఇవ్వటానికి ముందుకు రావటం లేదు. కొన్ని చోట్ల తమ ఆస్తులు, అప్పుల విషయాలు వెల్లడిస్తే పథకాలు రావనే అపోహ ప్రజల్లో నెలకొని ఉంది. ఈ నేపథ్యంలో ప్రజల అపోహలపై తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించడం చారిత్రాత్మక ఘట్టమని చెప్పారు. ఎన్యుమరేటర్లు సేకరించే సమాచారం అంతా గోప్యంగా ఉంటుందని, సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్యుమరేటర్లకు ఇబ్బంది కలిగించడం సరికాదన్నారు. ఈ సర్వే తర్వాత సంక్షేమ పథకాల్లో ఎటువంటి కోత ఉండదని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అయితే పేద వర్గాల నుంచి మాత్రం కుల గణన సర్వేకు విశేష స్పందన కనిపిస్తోంది. పల్లెటూళ్లలో చాలా మంది సర్వే సిబ్బందికి సహకరిస్తున్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు కావాలంటూ పెద్ద సంఖ్యలో విజ్ఞప్తులు చేస్తున్నారు. ఎన్యుమరేటర్లు అడిగి వివరాలు పూర్తిగా ఇచ్చేస్తున్నారు. పట్టణాల్లో మాత్రం ఇందుకు భిన్నంగా వివరాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సమాచార గోప్యతపై మంత్రి పొన్నం క్లారిటీ ఇచ్చారు.

# కురుమూర్తి స్వామి సేవలో సీఎం రేవంత్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపురంలోని శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. ఉదయం రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్ నుంచి అమ్మాపురం చేరుకున్న రేవంత్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సీఎం రేవంత్‌కు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని బహుకరించారు. సీఎం రేవంత్ వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ ఉన్నారు. దర్శనం కంటే ముందు.. కురుమూర్తి స్వామి దేవాలయానికి సమీపంలో రూ. 110 కోట్లతో చేపట్టనున్న ఆలయ ఘాట్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. మంత్రులతో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఏడుకొండల మధ్యలో ఉన్న కాంచనగుహలో కొలువుదీరిన కురుమూర్తి ఆలయానికి చేరుకునేందుకు ప్రస్తుతం సరైన రోడ్డు మార్గం లేదు. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో.. కురుమూర్తి ఆలయానికి ఘాట్ రోడ్డు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండ్రోజుల క్రితం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.110 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. దీంతో నేడు ఆలయానికి వచ్చిన సీఎం రేవంత్ పనులు ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన సీఎం రేవంత్.. కురుమూర్తి స్వామి దయతోనే తాను సీఎం అయినట్లు చెప్పారు. ఈ జిల్లా నుంచి 12 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ, ఒక సీఎం ఉన్నారని.. జిల్లాను విశేషంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా ప్రజలకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే జాతరలలో కురుమూర్తి జాతర కూడా ఒకటి. పేదల తిరుపతిగా కురుమూర్తి ఆలయాన్ని పిలుస్తుంటారు. ప్రస్తుతం కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం (నవంబర్ 9) తెల్లవారుజామున ఉత్సవమూర్తులను పుష్కరిణి వరకు ఊరేగింపుగా తీసుకొచ్చిన అర్చకులు శాస్త్రోక్తంగా చక్రస్నానం పూర్తి చేసి సప్త వాహన సేవలు నిర్వహించారు. అనంతరం భక్తులు పుష్కరిణిలో స్నానాలు చేసి ఉద్దాల మండపంలో పాదుకల ఆశీర్వాదం తీసుకొన్నారు. ఆ తర్వాత కురుమూర్తిస్వామితో పాటు లక్ష్మీదేవి, చెన్నకేశవస్వామి, ఆంజనేయస్వామిలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండ దిగువన మట్టి కుండలో నైవేద్యం వండి దాసంగాలు సమర్పించారు. ఉత్సవానికి వచ్చిన భక్తులు, యాత్రికులు జాతర మైదానంలో రాత్రి బసకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# తెలంగాణ వెదర్ రిపోర్టు

నైరుతి బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తనం ఇవాళ రాత్రి లేదా సోమవారం ఉదయం అల్పపీడనంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ అధికారులు (%×వీణ%) వెల్లడించారు. రానున్న 2 రోజుల్లో పశ్చిమ దిశగా తమిళనాడు, శ్రీలంక తీరాల మీదుగా ఈ ఆవర్తనం కొనసాతుందని పేర్కొంది. ఈ అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల వర్షాలు కురుస్తాయని అన్నారు. తెలంగాణలో నేటి నుంచి రెండ్రోజులు ఉపరితల ఆవర్తనం ప్రభావం అంతగా ఉండదన్నారు. నవంబర్ 11, 12 తేదీలలో రాష్ట్రంలో పొడి వాతావరణమే ఉంటుందని చెప్పారు. నవంబర్ 13న రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు ఛాన్స్ ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో భిన్న వాతావరణం ఉంటుందని చెప్పారు. ఉదయం వేళల్లో చల్లగా.. మధ్యాహ్నం ఎండ కాసినా.. సాయంత్రానికి మేఘావృతమై ఉంటుందన్నారు. ఉదయం వేళ పొగ మంచు కమ్ముకునే ఛాన్స్ ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం తూర్పు, ఈశాన్య దిశలో గంటల 4 నుంచి 8 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో గరిష్ట ఉష్ణోగ్రత 31 డిగ్రీలు కాగా.. కనిష్ట ఉష్ణోగ్రత 19 డిగ్రీల మేర నమోదు అవుతున్నట్లు వెల్లడించారు. ఇక అల్పపీడనం ప్రభావంతో ఏపీలోని దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈ రెండ్రోజులు ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. మిగతా చోట్ల తేలికపాటి జల్లులకు ఛాన్స్ ఉందన్నారు. వర్షం హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లకపోవటం మంచిదని చెప్పారు. తీరం వెంట బలమైన గాలులు వీస్తాయన్నారు. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ సంస్థ ప్రజలకు సూచించింది.

# హోటల్‌లో భారీ పేలుడు

హైదరాబాద్ జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు సమీపంలో భారీ పేలుడు జరిగింది. రోడ్డు నంబరు 1లోని ఓ హోటల్‌లో ఈ పేలుడు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ మహిళ సహా.. మరో బాలిక తీవ్రంగా గాయపడింది. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఉదయం 4.40 గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ స్పైసీ కిచెన్ రిస్టారెంట్ ఈ పేలుడు ప్రమాదం చోటు చేసుకుంది.ఏసీ కంప్రెషర్ లేదా ఫ్రిజ్ కంప్రెషర్ పేలడంతో భారీ పేలుడు సంభవించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. భారీ పేలుడుతో రెస్టారెంట్ ప్రహరీ రాతి గోడ పూర్తిగా ధ్వంసం అయింది. అయితే హోటల్ పక్కనే దుర్గా భవానీ బస్తీలో కొందరు పేదలు సిమెంట్ రేకులతో తాత్కాలికంగా నిర్మించిన షెడ్లలో నివాసం ఉంటున్నారు. ప్రహరీ గోడ రాళ్ల ఎగిరిపడి వారి బస్తీలోని ఇండ్లపై పడటంతో ఐదు ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఓ మహిళ, మరో బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలపాలైన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. వారికి ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. ఇక సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పాట్‌కు చేరుకొని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కంప్రెషర్ పేలుడు ద్వారానే ఈ ఘటన చోటు చేసుకుందని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. విచారణ తర్వాత పేలుడుకు గల కారణాలు తెలుస్తాయన్నారు. ఇదిలా ఉండగా.. గాఢ నిద్రలో ఉండగా.. ఒక్కసారిగా పేలుడు శబ్దం రావటంతో చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. తాము గత 40 ఏళ్లుగా ఈ బస్తీలో ఉంటున్నామని బాధితులు వెల్లడించారు. చిన్న చిన్న పనులు చేసుకొని కుటుంబాన్ని పోషించుకునే తాము పేలుడు ధాటికి సర్వం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు. కాగా, ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## పాలమూరుని అభివృద్ధి చేసుకోనివ్వండి

ఆదివారం మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పాలమూరుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు బిడ్డనై ఉండి.. ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు తనను క్షమించరన్నారు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు సార్లు సీఎం అయ్యారని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. పాలమూరు యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తామన్నారు. తమ పరిశ్రమలో 2 వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని అమర్‌రాజా సంస్థ హామీ ఇచ్చిందని తెలిపారు. గ్రామగ్రామానికి తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత తనదని తెలిపారు. బీటీ రోడ్ల నిర్మాణాలకు అంచనాలు తయారు చేయాలంటూ ఈ సందర్భంగా ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాలమూరుకు విద్య, వైద్యం, ఉపాధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. అంతకుముందు చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్‌లోని కురుమూర్తి స్వామిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఘాట్ రోడ్డు కారిడార్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఇప్పటికీ కురుమూర్తి ఆలయంలో మౌలిక సదుపాయాలు లేవని ఆయన పేర్కొన్నారు. అందుకే రూ.110 కోట్లతో ఘాట్ రోడ్ కారిడార్ నిర్మిస్తున్నామన్నారు. కురుమూర్తి ఆలయానికి ఏం కావాలో కలెక్టర్ నివేదిక ఇస్తే నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. పేదల తిరుపతిగా కురుమూర్తి ఆలయాన్ని కొలుస్తారన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పాలమూరులో ప్రాజెక్టులు సైతం పూర్తి కాలేదన్నారు. కేసీఆర్ హయాంలో పాలమూరుకు పరిశ్రమలు, ప్రాజెక్టులు రాలేదని విమర్శించారు. పాలమూరులో ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మక్కల్, నారాయణ్ పేట్, కొడంగల్ ప్రాంతాలకు కృష్ణా జలాలు తీసుకు వస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ వెంట మంత్రులు కోమటిరెడ్డి, రాజనర్సింహ తదితరులు ఉన్నారు.

## కార్ల కంటైనర్‌లో మంటలు

కంటైనర్ ఇంజిన్ నుంచి పొగలు వచ్చి, అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే ఇంజిన్ నుంచి వెనుక భాగానికి మంటలు వ్యాపించాయి. కొత్త కార్లకు మంటలు అంటుకొని ఒక్కొక్కటీ దగ్ధమయ్యాయి. ఇంజిన్‌లో మంటలు వెలువడగానే.. కంటైనర్ ఆపేసి, కిందకి దూకాడు డ్రైవర్. అనంతరం ఎమర్జెన్సీ ఫోన్ నంబర్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది.. అగ్నిమాపక యంత్రంతో వెంటనే అక్కడికి చేరుకున్నారు. జహీరాబాద్ అగ్నిమాపక సిబ్బందితో పాటు మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీకి చెందిన ఫైరింజన్, సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. చాలాసేపు ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాలేదు. రహదారిని తాత్కాలికంగా మూసివేసి సహాయక చర్యలు కొనసాగించారు. కొన్ని గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంజిన్‌లో షార్ట్ సర్క్యూట్ లేదా అధికంగా వేడెక్కడం కారణంగా మంటలు వ్యాపించి ఉండొచ్చునని డ్రైవర్ తెలిపాడు. కచ్చితమైన కారణాన్ని గుర్తించి పూర్తి స్థాయిలో నష్టాన్ని అంచనా వేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వారు తెలిపారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలను వాహనదారులు తమ సెల్ ఫోన్లలో బంధించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కార్తీక మాసం ఎఫెక్ట్

యాదాద్రీశుడి దర్శనానికి దాదాపు 3 గంటల సమయం పడుతోంది. స్వామి వారి నిత్య పూజలు, నిత్య కల్యాణోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాటు చేశారు.యాదాద్రి పేరు మారింది. ఇక నుంచి అన్ని రికార్డుల్లో యాదాద్రికి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇటీవల తన పుట్టినరోజు సందర్భంగా గుట్టలో ప్రత్యేక పూజలు చేసిన సీఎం రేవంత్.. తిరుమల తిరుపతి దేవస్థానంతరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడించారు. టెంపుల్ బోర్డు ఏర్పాటుకు అవసరమైన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు టీటీడీ స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. యాదగిరి గుట్టలో గోశాలలో గోవుల సంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని సూచించారు. గోవుల సంరక్షణకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. భక్తులు గుట్టపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల నాటికి విమాన గోపురం బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై వారం రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందించాలన సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# బిజినెస్

## ఎస్‌బిఐ ఫలితాలు ఆకర్షణీయం




దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 28 శాతం వృద్ధితో రూ. 18,331 కోట్ల నికర లాభాలు సాధించింది. రూ. 15,500 కోట్ల లాభాలు ప్రకటించే అవకాశం ఉందని వచ్చిన అంచనాలకు.. మించి మెరుగైన ఫలితాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ. 14,330 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా.. క్రితం క్యూ2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 5 శాతం పెరిగి రూ. 41,620 కోట్లకు చేరింది. 2023-24 ఇదే క్యూ2లో రూ. 39,500 కోట్ల ఎన్‌ఐఐ ప్రకటించింది. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎస్‌బిఐ స్థూల రుణాలు 15 శాతం పెరిగి రూ. 39.2 లక్షల కోట్లకు చేరాయి. డిపాజిట్లు 9 శాతం వృద్ధితో రూ. 51.17 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. క్రితం క్యూ2లో వ్యక్తిగత రుణాలు 13.66 శాతం పెరిగి రూ. 7,64,141 కోట్లుగా నమోదయ్యాయి. కరెంట్ ఎకౌంట్, సేవింగ్ ఎకౌంట్ డిపాజిట్లు 4.24 శాతం వృద్ధితో రూ. 19,65,899 కోట్లుగా ఉన్నాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.13 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే త్రైమాసికం ముగింపు నాటికి 2.55 శాతం ఎన్‌పిఎలు నమోదయ్యాయి. ఇదే సమయంలో 0.57 శాతంగా ఉన్న నికర నిరర్థక ఆస్తులు 0.53 శాతానికి తగ్గాయి. పారు బకాయిల కోసం రూ. 4,506 కోట్ల కేటాయింపులు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రుణాల్లో 14-16 శాతం వృద్ధి ఉండొచ్చని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. అయితే డిపాజిట్లలో మాత్రం 10-11 శాతం పెరుగుదల ఉండొచ్చని.. ఇంతక్రితం ఈ అంచనా 12-13 శాతంగా ఉందన్నారు. కార్పొరేట్ల రుణాల్లో తగ్గుదల ఉండొచ్చని శెట్టి ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌సెక్యూర్డ్ రుణాల్లోనూ మందగింపు చోటు చేసుకోవచ్చన్నారు.

## టాటా మోటర్స్‌కు అమ్మకాల సెగ..




దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టాటా మోటర్స్ లాభాలకు బ్రేక్‌పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ. 3,450 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ. 3,832 కోట్ల లాభంతో పోలిస్తే 9.9 శాతం పడిపోయింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ. 1,04,444 కోట్ల నుంచి రూ. 1,00,534 కోట్లకు పడిపోయినట్లు వెల్లడించింది. అమ్మకాలు తగ్గుముఖం పట్టడం వల్లనే లాభాల్లో క్షీణత కనబరిచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. నిర్వహణ ఖర్చులు రూ. 1,00,649 కోట్ల నుంచి రూ. 97,330 కోట్లకు తగ్గాయి. జేఎల్‌ఆర్ ఆదాయం 5.6 శాతం తగ్గి 6.5 బిలియన్ పౌండ్లకు పడిపోయింది. గత త్రైమాసికంలో సంస్థ ప్యాసింజర్ వాహన విక్రయాలు 6.1 శాతం తగ్గి 1,30,500కు పడిపోయాయి. కమర్షియల్ వాహన అమ్మకాలు కూడా ఏడాది ప్రాతిపదికన 19.6 శాతం తగ్గి 79,800కి తగ్గాయి. ఐటీ సేవల సంస్థ విప్రోలో 1.6 శాతం వాటాను కొనుగోలు చేసింది ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ప్రేమ్‌జీ. పూర్తిగా బ్లాక్‌డీల్‌లో జరిగిన ఈ ఒప్పందం విలువ రూ. 4,757 కోట్లు. షేరుకు రూ. 560 చొప్పున 8,49,54,128 షేర్లను బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసింది. దీంతో విప్రోలో అజీం ప్రేమ్‌జీకి చెందిన ప్రేమ్‌జీ ట్రేడర్ 4.49 కోట్ల షేర్లను కొనుగోలు చేసినట్లు అయింది.

# జీవితకాల కనిష్ఠానికి పడిపోయిన రూపాయి విలువ



అమెరికా డాలర్ మారకంలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ జీవితకాల కనిష్ఠ స్థాయికి దిగజారింది. దేశీయ మార్కెట్లలోకి విదేశీ సంస్థాగత పెట్టుబడుల ప్రవాహం తగ్గిపోవడం, మరోవైపు మార్కెట్లు స్తబ్దుగా ఉండడం రూపీ విలువపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇవాళ ప్రారంభ ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 5 పైసలు మేర క్షీణించింది. దీంతో జీవితకాల కనిష్ఠ స్థాయి 84.37కి పతనమైంది. ఫారెక్స్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపాయి ఈ రోజు లాభంతో 84.32 వద్ద ప్రారంభమైంది. అయితే ఆ తర్వాత 5 పైసలు పడిపోయి ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. కాగా గత ట్రేడింగ్ సెషన్ గురువారం అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి 1 పైసా మేర క్షీణించిన విషయం తెలిసిందే. వడ్డీరేట్లను తగ్గిస్తూ ఇటీవల అమెరికా ఫెడరల్ రిజర్వ్ తీసుకున్న నిర్ణయంతో గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో పరిస్థితులు మారాయని ఫారెక్స్ ట్రెడర్స్ చెబుతున్నారు. మరోవైపు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా గెలవడంతో పన్నులు, వాణిజ్య విధానాలు గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లను ప్రభావితం చేస్తాయేమోననే ఆందోళనలు నెలకొన్నాయని, అందుకే రూపాయి ఒడిదొడుకులకు లోనవుతోందని, తిరిగి పతన బాట పట్టిందని నిపుణులు చెబుతున్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఇటీవల ద్రవ్య విధాన ప్రకటనలో బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 0.25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో 4.5 శాతానికి పడిపోయింది. ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయంపై మార్కెట్ దృష్టి ఉంటుందని సీఆర్ ఫారెక్స్ అడ్వైజర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ పబరి అన్నారు. ద్రవ్యోల్బణం, ఉపాధిలో సమతుల్య నష్టాలను గుర్తించి యూఎస్ ఫెడ్ తటస్థ నుంచి వడ్డీ రేటును తగ్గించిందని, ఆర్బీఐ నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలన్నారు.

# అమెరికాలో వడ్డీరేట్ల కోత భారతీయ



అమెరికా ఫెడరల్ రిజర్వ్ గురువారం వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించింది. 2024లో వడ్డీ రేట్లు తగ్గించడం ఇది రెండోసారి. ద్రవ్యోల్బణం ఇప్పుడు నియంత్రణలోకి వస్తుందని ఫెడ్ అభిప్రాయపడింది. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికై 48 గంటలు కూడా గడవని తరుణంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. యుఎస్ సెంట్రల్ బ్యాంక్ ఎకనామిక్ డేటాపై నిఘా ఉంచుతుందని యుఎస్ ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ చెప్పారు. డిసెంబర్‌లో జరిగే తదుపరి సమావేశంలో, 2024లో వడ్డీ రేట్లలో తుది కోత పెట్టాలా వద్దా అని ఫెడ్ నిర్ణయిస్తుంది. అమెరికాలో వడ్డీ రేట్ల తగ్గింపు భారత్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందా.. వడ్డీ రేట్ల తగ్గింపు అమెరికా, ఇతర దేశాల వడ్డీ రేట్ల మధ్య వ్యత్యాసాన్ని పెంచవచ్చు. దీని కారణంగా.. కరెన్సీ క్యారీ ట్రేడ్ పరంగా భారతదేశం వంటి దేశాలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చు. యూఎస్ వడ్డీ రేట్లు తక్కువగా ఉంటే, మధ్యవర్తిత్వానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఇతర దేశాలలో కూడా వడ్డీ రేట్ల తగ్గింపు దశ ప్రారంభమయ్యే వరకు ఇది కొనసాగుతుంది. వడ్డీరేట్లను తగ్గించాలన్న ఫెడ్ సంకేతం అమెరికాలో వృద్ధికి ఊతం ఇస్తుంది. ప్రపంచ వృద్ధికి ఇది శుభవార్త కావచ్చు. యూఎస్ డెట్ మార్కెట్లలో తక్కువ రాబడులు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ స్టాక్‌లలో అస్థిరతకు దారితీయవచ్చు. దీంతో విదేశీ ఇన్వెస్టర్లలో ఉత్సాహం పెరిగే అవకాశం ఉంది. ఇది నిధుల ప్రవాహం కారణంగా కరెన్సీ మార్కెట్లపై కూడా ప్రభావం చూపవచ్చు. ఆర్‌బీఐ చివరిసారిగా మే 2020లో రెపో రేటును 40 బేసిస్ పాయింట్లు తగ్గించి 4%కి కుదించింది. అప్పుడు కరోనా మహమ్మారి కారణంగా డిమాండ్ తగ్గింది. ఉత్పత్తి కోతలు, ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది. అనియంత్రిత ద్రవ్యోల్బణాన్ని అధిగమించేందుకు ఆర్‌బీఐ రెపో రేటును 2.5 శాతం పెంచి 6.5 శాతానికి చేర్చింది. ద్రవ్యోల్బణం రేటును 4% వద్ద ఉంచాలని సెంట్రల్ బ్యాంక్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం 2% పైకి లేదా క్రిందికి వెళ్ళే స్వేచ్ఛను కలిగి ఉంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) తదుపరి సమావేశం డిసెంబర్ 4-6 తేదీల్లో జరగనుంది.

# స్పోర్ట్స్

# క్లీన్‌స్వీప్ ఎందుకయ్యాం? కోచ్, కెప్టెన్‌లపై ప్రశ్నల వర్షం




సొంతగడ్డపై వరుసగా 18వ టెస్టు సిరీస్ విజయం సాధించిన ఆనందాన్ని న్యూజిలాండ్ జట్టు ఆవిరి చేసింది. ఈ 12 ఏండ్లలో ఏ జట్టుకు సాధ్యం కాని ఘనతను సొంతం చేసుకుంటూ.. మూడు టెస్టుల సిరీస్‌లో టీమిండియాను వైట్ వాష్ చేసింది. స్వదేశంలో భారత జట్టుకు ఘోర పరాభవం ఎదురవ్వడాన్ని అభిమానులే కాదు మాజీ క్రికెటర్లు కూడా జీర్ణించుకోవడం లేదు. అంతచిక్కని ఈ దారుణ ఓటమిని భారత క్రికెట్ నియంత్రణ మండలి సైతం సీరియస్‌గా తీసుకుంది. కోచ్ గౌతం గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మలతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించింది.
న్యూజిలాండ్ చేతిలో 3-0తో టెస్టు సిరీస్ ఓటమిపై గుర్రుగా ఉన్న బీసీసీఐ కోచ్ గంభీర్, కెప్టెన్ రోహిత్‌లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. గంభీర్ కోచింగ్ విధానంపై కూడా బీసీసీఐ పెద్దలు మండిపడ్డారు. సుమారు ఆరుగంటల పాటు సాగిన సమీక్ష సమావేశంలో ఈ ఇద్దరి నిర్ణయాలను అధ్యక్షుడు రోజర్ బిన్ని, సెక్రటరీ జై షాలు తప్పుపట్టారు. 'అప్పటికే రెండు టెస్టుల్లో ఓటమి ఎదురైనా.. మళ్లీ స్పిన్ పిచ్ కావాలని ఎందుకు అడిగారు?' సిరీస్‌లో కీలకమైన మూడో టెస్టుకు 'జస్ప్రీత్ బుమ్రాకు ఎందుకు విశ్రాంతినిచ్చారు?' అని గంభీర్, రోహిత్‌లను నిలదీశారు. గౌతీ, హిట్‌మ్యాన్‌లు వివరణ ఇచ్చినా సరే క్లీన్‌స్వీప్ కావడం మాత్రం తీవ్రగా పరిగణించాల్సిన విషయమని బీసీసీఐ అధ్యక్షుడు, సెక్రటరీలు తేల్చి చెప్పారు.

**46 పరుగులకే ఆలౌట్**


బంగ్లాదేశ్‌పై 2-0తో టెస్టు సిరీస్ గెలుపొందిన టీమిండియాకు న్యూజిలాండ్ దిమ్మదిరిగే షాకిచ్చింది. చిన్నస్వామి స్టేడియంలో భారత్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్.. ఆ మ్యాచ్‌లో రచిన్ రవీంద్ర సూపర్ సెంచరీతో కోలుకొని 8 వికెట్ల తేడాతో 8 విజయభేరి మోగించింది. ఇక టర్నింగ్ ట్రాక్ అయిన పుణేలో కూడా న్యూజిలాండ్‌దే పైచేయి అయింది. మిచెల్ శాంట్నర్ 13 వికెట్లతో విజృంభించగా రోహిత్ సేనకు ఓటమి తప్పలేదు.
ఇక వైట్‌వాష్ తప్పాలంటే గెలుపే లక్ష్యంగా వాంఖడేలో బరిలోకి దిగిన భారత జట్టు అనూహ్యంగా తడబడింది. రిషభ్ పంత్ అర్ధ శతకంతో పోరాడినా గెలిపించలేకపోయాడు. అజాజ్ పటేల్ తిప్పేయడంతో భారీ ఓటమితో తొలిసారి స్వదేశంలో వైట్‌వాష్‌కు గురైంది. అంతేకాదు మూడింటా ఓడిన రోహిత్ సేన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. కివీస్‌పై ఒక్క మ్యాచ్‌లోనూ గెలవని భారత్ డబ్ల్యూటీసీ పట్టికలో అగ్రస్థానం కోల్పోయింది.

## అవును నిజమే.. కెప్టెన్సీ పోతుందేమోనని భయపడ్డా..!



తొడ కండరాల గాయం నుంచి కోలుకున్న ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ పునరాగమనం చేయబోతున్నాడు. రెండు నెలలకు పైగా జట్టుకు దూరమైన ఈ డాషింగ్ బ్యాటర్ వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌తో పునరాగమనం చేయనున్నాడు. కరీబియన్ జట్టుతో తొలి టీ20కి ముందు బట్లర్ మాట్లాడుతూ ఓ ఆసక్తికర విషయం పంచుకున్నాడు. టీ20 వరల్డ్ కప్ సెమీ ఫైనల్లో భారత జట్టు చేతిలో ఓటమి అనంతరం తనపై వేటు పడుతుందని, కెప్టెన్సీ కూడా పోతుందని భయపడ్డానని బట్లర్ అన్నాడు. 'ఒకానొక దశలో బోర్డు, సెలెక్టర్లు నన్ను కెప్టెన్‌గా తప్పిస్తారేమోనని భయపడ్డాను. టీ20 వరల్డ్ కప్ ముగిశాక నాపై వేటు పడడం ఖాయం అనిపించింది. ఎందుకంటే.. ఇంగ్లండ్ వన్డే, టీ20 జట్టు వైఫల్యానికి కారణాలపై టీమ్ డైరెక్టర్ రాబిన్ కీ చాలా లోతుగా అధ్యయనం చేశాడు. ఆ సమయంలో నాకు భయం వేసింది. ఇంకేముంది నన్ను కెప్టెన్‌గా తొలగిస్తారు? అని మనసులో చాలా ఆందోళన చెందాను' అని బట్లర్ వివరించాడు. పొట్టి వరల్డ్ కప్ అనంతరం టీమ్ డైరెక్టర్ రాబిన్ కీతో చాలాసేపు మాట్లాడానని బట్లర్ చెప్పాడు. 'వైట్‌బాల్ క్రికెట్‌లో ఇంగ్లండ్‌ను సమర్థంగా నడిపించగల కెప్టెన్ నేను అని, ఆ నమ్మకం నాకు ఉందని రోబికి తెలిపాను. అందుకు ఆయన కూడా అవును అన్నట్టు తలూపాడు. రాబోయే రోజుల్లో ఇంగ్లండ్‌ను విజయాల బాట పట్టించి.. పూర్వ వైభవం తీసుకురాగల సామర్థ్యం నాకుందని రాబిన్ అనుకున్నాడు' అని బట్లర్ వెల్లడించాడు. వెస్టిండీస్, ఇంగ్లండ్‌ల మధ్య ఐదు టీ20ల సిరీస్ నవంబర్ 10న మొదలవ్వనుంది.

## 6 వికెట్ల తేడాతో నెగ్గిన ఆస్ట్రేలియా-ఏ జట్టు



మెల్‌బోర్న్: ఇండియా-ఏతో జరిగిన అనధికార టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా-ఏ జట్టు ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 168 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా.. 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకున్నది. వెబ్‌స్టర్ 46, శామ్ కోన్‌స్టాస్ 73 రన్స్ చేశారు. ఆ ఇద్దరూ అయిదో వికెట్‌కు అజేయంగా 96 రన్స్ జోడించి ఆస్ట్రేలియా జట్టుకు విజయాన్ని అందించారు. ఇండియా ఏ జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో 229 రన్స్‌కు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో భారత్ తరపున జురల్ రాణించాడు. అతను రెండు ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. చాలా కూల్‌గా అతను తన బ్యాటింగ్ కొనసాగించాడు. సీనియర్ జట్టుకు అతను ఎంపికయ్యాడు. ఇండియన్ బౌలర్లలో ప్రసిద్ధి కృష్ణ ఒక్కడే రాణించాడు. అతను రెండు ఇన్నింగ్స్‌లో కలిపి ఆరు వికెట్లు తీసుకున్నాడు.

**స్కోరు బోర్డు**

**ఇండియా-ఏ 161 %ం 229**

**%ఆస్ట్రేలియా-ఏ 223 %ం 169/4**

# నిద్రలోకి త్వరగా వెళ్లిపోవాలంటే..



ఇప్పుడు మనం సాంకేతిక యుగంలో ఉన్నాం. ప్రపంచంలో ఏ మూల ఏం జరుగుతున్నా అరచేతిలో ఉన్న ఫోన్ ద్వారా తెలుసుకునే స్థాయిలో అభివృద్ధి చెందాం. దీనికి తోడు స్మార్ట్ యుగంలో వెల్లువలా దూసుకు వచ్చిన యాప్స్ వల్ల మన జీవితం మరింత సుఖమయం అయిపోయింది. మంచి వెనుక చెడు ఉన్నట్టు.. అదేపనిగా ఫోన్ కు బానిస కావడం వల్ల కళ్ళ మీద ఒత్తిడి పెరిగిపోతుంది. ఫలితంగా కునుకు కరువు అవుతుంది. ఒకప్పుడు రాత్రి 8:00 కల్లా ముసుగు తన్నేవారు. ఇప్పుడు రాత్రి 12 దాటినా స్మార్ట్ ఫోన్ తోనే కాలక్షేపం చేస్తున్నారు. దీనివల్ల కళ్ళకు, శరీరానికి విశ్రాంతి లేకపోవడంతో అనారోగ్యం బారిన పడుతున్నారు. మానసిక సమస్యలు కూడా ఇబ్బంది పెడుతుండడంతో అనివార్యంగా వైద్య నిపుణుల సూచన మేరకు నిద్ర కలిగించే మాత్రలు వేసుకోవాల్సి వస్తోంది. అయితే దీర్ఘ కాలం ఈ మాత్రలు వేసుకోవడం వల్ల ఆరోగ్యం పై వాటి ప్రభావం తీవ్రంగా ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి సమయంలో పడుకున్న వెంటనే నిద్ర లోకి జారుకోవాలి అంటే ఏం చేయాలంటే. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం, రాత్రి భోజనం ఇన్నిసార్లు ఆహారం తీసుకున్నాకా అది వెంటనే కరగాలి.. శరీరానికి శక్తినివ్వాలి. అది కరగాలంటే అరిగేదాకా ఏదో ఒక పని చేస్తూ ఉండాలి. అప్పుడే శరీరానికి శ్రమ కలుగుతుంది. దేహం అలిసిపోతుంది. ఫలితంగా వెంటనే నిద్ర వచ్చేస్తుంది. ఉదయం, సాయంత్రం వ్యాయామం చేస్తే వైద్యుడిని సంప్రదించాల్సిన అవసరం ఉండదని నివేదికలు చెబుతున్నాయి. రోజూ ఒకే సమయానికి పడుకోవడం వల్ల శరీరం ఒక టైం టేబుల్ కు అలవాటు పడుతుంది. మొదట్లో కాస్త ఇబ్బందిగా ఉండొచ్చు. కానీ సమయానికి నిద్ర ముంచుకొస్తుంది. నిద్రకి కనీసం మూడు గంటల ముందు భోజనం చేస్తే బాగుంటుంది. దానివల్ల జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. తిన్నది పూర్తిగా జీర్ణం అయిపోయి తొందరగా నిద్ర పడుతుంది. బెడ్ రూమ్ లో చాలామంది లైట్స్ ఆన్ లో ఉంచుతారు. ఆ విద్యుత్ దీపాల కాంతి మన కళ్ళను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల త్వరగా నిద్ర పట్టదు. అలాంటప్పుడు బెడ్ రూమ్ లో లైట్స్ వెంటనే ఆఫ్ చేయండి. మొబైల్ ఫోన్ పక్కన పెట్టండి. దానిని చూస్తూ ఉంటే నిద్ర పట్టదు. పైగా సమయం అంతా వృధా అవుతుంది.. చాలామందికి పడుకునే ముందు టీ లేదా కాఫీ తాగడం అలవాటు. కానీ ఇది మంచి పద్ధతి కాదు. టీ లేదా కాఫీలో కెఫిన్ ఉండటంవల్ల నిద్ర భంగం కలుగుతుంది.

అందుకే రాత్రి పడుకునే ముందు కనీసం నాలుగు గంటల ముందు వరకు వీటిని తాగొద్దు. ఒత్తిడిని దూరం చేసుకుంటే నిద్ర హాయిగా పడుతుంది. మీరు నిద్రకు ఉపక్రమించే ముందు హాయిగా ఉండేందుకు ప్రయత్నించండి. శరీరంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉన్నప్పుడు నిద్ర ముంచుకొస్తుంది. స్నానం చేసి ఒంట్లో వేడిని తగ్గించుకుంటే నిద్ర మరింత బాగా పడుతుంది. ఇప్పుడు పనివేళలు పూర్తిగా మారిపోయాయి కాబట్టి పొద్దంతా పడుకోవడం.. రాత్రంతా పనిచేయడం పరిపాటిగా మారింది. మధ్యాహ్నం నిద్రపోవడం మంచిదే. కానీ ఎక్కువసేపు నిద్రపోతే రాత్రి నిద్ర పట్టదు. అందుకే పగటిపూట నిద్ర పోకపోవడం మంచిది. ఇన్ని చేసినప్పటికీ నిద్ర రాకపోతే పుస్తకం చదవడాన్ని అలవాటు చేసుకోండి. దీనివల్ల త్వరగా నిద్ర ఆవహించేస్తుంది. మరి ముఖ్యంగా పడుకునే ముందు ధ్యానం చేస్తే మరింత ఫలితం ఉంటుంది.



# మోకాళ్ల నొప్పులు బాధిస్తున్నాయా?

ఇటీవల కాలంలో ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో అరవై ఏళ్లు వచ్చినా రాని నొప్పులు ఇప్పుడు నలభై ఏళ్లకే బాధిస్తున్నాయి. దీనికి కారణం సమతుల్య ఆహారం తీసుకోకపోవడమే. కానీ ఎవరు పట్టించుకోవడం లేదు. అందరు మాంసాహారాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రొటీన్లు, విటమిన్లు పుష్కలంగా లభించే పదార్థాలపై దృష్టి పెట్టడం లేదు. ఫలితంగా చిన్న వయసులోనే మోకాళ్ల నొప్పులు బాధిస్తున్నాయి. ఎక్కువ సేపు కూర్చుని పనిచేయడం, పోషకాలు లేని ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం వంటి కారణాలతో కీళ్లు, మోకాళ్లు, నడుము నొప్పులు బాధిస్తున్నాయి. కాల్షియం లోపం వల్ల ఎముకలు బలహీనంగా మారుతున్నాయి.దీంతో చిన్న ప్రమాదాలకే ఎముకలు విరగడం జరుగుతుంది. కీళ్ల నొప్పులు వేధిస్తున్నాయి. సరైన ఆహారం తీసుకోకపోవడంతోనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయి. కాల్షియం ఉండే ఆహారం తీసుకుంటే ఈ సమస్యల నుంచి బయటపడొచ్చు. దీనికి ఓ ఆహారం తీసుకుంటే చాలు. మన నొప్పులకు చెక్ పెట్టొచ్చు. అటుకులు, పెరుగుతో ఓ వంటకం తయారు చేసుకుంటే పరిష్కారం లభిస్తుంది. దీనికి ముందుగా కడాయిలో ఆలివ్ నూనె వేసి వేడి చేసుకోవాలి. తరువాత అందులో ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, మునగాకు, పసుపు, చిన్నగా తరిగిన పచ్చిమిర్చి, అల్లం, ఉప్పు వేసుకుని వేయించాలి. తరువాత నానబెట్టుకున్న అటుకులు నీళ్లు పిండి వేసుకుని కలుపుకోవాలి. అటుకులు వేగిన తరువాత పెరుగు, కొత్తిమీర వేసుకుని కలుపుకోవాలి. రెండు నిమిషాలు కలుపుకుని తరువాత తీసుకుంటే సరిపోతుంది. దీంతో మోకాళ్ల నొప్పులు రాకుండా ఉంటాయి. ఇంకా మనం తీసుకునే పాలల్లో కూడా కాల్షియం ఉంటుంది. కానీ ఎవరు కూడా పాలు తాగేందుకు ఇష్టపడరు. నువ్వుల్లో కూడా కాల్షియం మెండుగా ఉంటుంది. రోజు భోజనం చేశాక ఓ నువ్వుల ముద్ద ఆహారంగా తీసుకుంటే మోకాళ్ల నొప్పులు ఇట్టే మాయమవుతాయి. వీటిని పాటించి మోకాళ్ల నొప్పుల నుంచి దూరం కావచ్చు.

# ఎర్రగా ఉన్నాయని ఆపిల్స్ తింటున్నారా?

రోజు ఒక ఆపిల్ తింటే చాలు వైద్యుడి దగ్గరకు వెళ్లాల్సిన అసవరం ఉండదని చెబుతుంటారు. ఆపిల్ కు ఉన్న విలువ అలాంటిది. పండ్లు తింటే ఎంతో ప్రయోజనమని తెలియడంతో వాటిని తినేందుకు ఎక్కువ ఇష్టపడుతున్నారు.కానీ ఇటీవల కాలంలో పండ్లపై వాడే రసాయనాలతో పండ్లు రంగులుగా కనిపిస్తున్నా అవి తినడం వల్ల అనర్థాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులను ఆకట్టుకోవడానికి వ్యాపారులు రసాయనాలతో రన్నలు వేస్తున్నారు. దీంతో ఆరోగ్యం దెబ్బ తింటుంది. ఆపిల్స్ విషయంలో రంగుల ప్రభావం ఎక్కువ కావడంతో పలు రోగాల బారిన పడుతున్నారు. ఆపిల్స్ హిమాచల్ ప్రదేశ్, బెంగుళూరు నుంచి ఎక్కువగా ఆపిల్స్ రవాణా అవుతుంటాయి. దీంతో ఇవి ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు రంగులు కలిపిన రసానాలను పైన చల్లి వాటిని భద్రపరుస్తున్నారు బూట్లకు వాడే పాలిష్ తరహా రసాయనాలు పండ్లపై చల్లుతున్నారు. దీంతో ఇవి నిగారింపుగా కనిపిస్తున్నాయి. వ్యాపారులే రంగులు పూసి ఆకర్షణీయంగా ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నారు. దీంతో వాటిని ప్రజలకు అంటగట్టేందుకు సిద్ధపడుతున్నారు. వీటితో ఆరోగ్యం పాడైపోయే ప్రమాదం పొంచి ఉంటోంది.రసాయనాలు పూసిన ఆపిల్స్ తిన్న ప్రజల ఆరోగ్యం పాడైపోతోంది. పట్టణాల్లో వీటిని విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని పిల్లలకు తినిపించడం వల్ల వారిలో తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా కేన్సర్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పలు ప్రాంతాల్లో ఇలా ఇష్టారీతిగా పండ్లు విక్రయిస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదు. వ్యాపారుల మీద కనీస చర్యలు తీసుకోవడం లేదు. దీంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారాలు విస్తరిస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

రసాయనాలు చల్లే పండ్లతో రోగాలు వ్యాపించే ప్రమాదమున్నా అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారనే వాదనలు వస్తున్నాయి. రసాయనాలు వాడిన వాటిని తినడం వల్ల రోగాలు సోకే ప్రమాదం ఉంది. వీటిని తినే ముందు నీటిలో ఉప్పువేసి కడిగిన తరువాత తినాలి. లేదంటే రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశించి వ్యాధుల బారిన పడే అవకాశాలున్నాయి. దీంతో ఆపిల్ లను తినే ముందు జాగ్రత్తగా ఉండాలి. లేదంటే మనకు నష్టాలే రానున్నాయి. ఆపిల్ లు తినటానికి ముందే వాటిని శుభ్రం చేసుకుని తినడానికి చొరవ తీసుకుంటే మంచిది.

# కరోనా వ్యాక్సిన్ విషయమై శుభవార్త చెప్పిన భారత్ బయోటెక్

గత కొన్ని నెలలుగా ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రాణాంతక కరోనా వైరస్ వ్యాక్సిన్ విషయమై ఫార్మా దిగ్గజ సంస్థ భారత్ బయోటెక్ గుడ్ న్యూస్ అందించింది. ఈ కంపెనీ రూపొందిస్తున్న కరోనా వ్యాక్సిన్ (అనీలజీలీతిని)ను అనుకున్న సమయానికంటే ముందుగానే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. భారత వైద్య పరిశోధన మండలి (ఎఅఓఫీ)తో కలిసి భారత్ బయోటెక్ 'కొవాగ్జిన్' టీకాను అభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది మార్చి తర్వాతే ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తుందని కొన్ని రోజుల కిందట కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. కరోనా యోధులకే ముందుగా టీకా అందించనున్నట్లు పేర్కొంది. అయితే.. అంతకంటే ముందుగా ఫిబ్రవరిలోనే వ్యాక్సిన్ విడుదలయ్యే అవకాశం ఉందని ఐసీఎంఆర్ సీనియర్ శాస్త్రవేత్త రజనీకాంత్ గురువారం (నవంబర్ 5) అన్నారు. కొవిడ్-19 టాస్క్‌ఫోర్స్ సభ్యుడైన ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

కొవాగ్జిన్‌కు సంబంధించి ఇప్పటికే రెండు దశల ప్రయోగాలు విజయవంతంగా పూర్తయ్యాయి. మూడో దశ ప్రయోగాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటికి ఐసీఎంఆర్ అనుమతి లభించింది. దేశంలోని 13 నుంచి 14 రాష్ట్రాల్లో సుమారు 25 నుంచి 30 ప్రాంతాల్లో వ్యాక్సిన్ ప్రయోగాలు జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు భారత్ బయోటెక్ తెలిపింది. కొవాగ్జిన్ సమర్థంగా పనిచేస్తోందని, వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలోనే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని రజనీకాంత్ పేర్కొన్నారు. మొదటి, రెండో దశ ప్రయోగాల్లో, జంతువులపై జరిపిన ప్రయోగాల్లో వ్యాక్సిన్ సమర్థంగా పనిచేసిందని రజనీకాంత్ తెలిపారు.



అయితే.. మూడో దశ ఫలితాలు పూర్తి కాకుండా 100 శాతం కచ్చితంగా పనిచేస్తుందని చెప్పలేమన్నారు. వ్యాక్సిన్ అత్యవసర వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచన చేస్తోందని రజనీకాంత్ తెలిపారు. మూడో దశ ప్రయోగాలు కాకముందే టీకా అందజేస్తారా అనే ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. ఆ అంశంపై ఐసీఎంఆర్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. వ్యాక్సిన్ అత్యవసర వినియోగం అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నామని ఇటీవల కేంద్ర ఆరోగ్య మంత్రి హర్షవర్ధన్ కూడా తెలిపారు.

# ఆరోగ్యమైన దంతాలు కోసం పసుపుని వాడండి


అందంగా ఉండాలంటే ముఖం ఒక్కటే సౌందర్యంగా ఉంటే సరిపోదు. ముఖంతో పాటు అందమైన చిరునవ్వు కావాలి. అందమైన చిరునవ్వు కావాలంటే ఆరోగ్యవంతమైన పళ్ళు ఉండాలి. ఇక బలమైనా, ఆరోగ్యకరమైన పళ్ళకి కావాల్సిన కాల్షియం, మెగ్నీషియం, సెలీనియం, విటమిన్ సీ అన్నీ పసుపులో ఉన్నాయి. ఇందులో ఉండే యాంటీ-ఇన్ఫ్లమేటరీ. యాంటీ-బాక్టీరియల్ ప్రాపర్టీస్ ఓరల్ ప్రాబ్లంస్ నించి రిలీఫ్ ని ఇస్తాయి.



పసుపు తో డైరెక్ట్ గా అలాగే కానీ, లేదా ఇంకొన్ని పదార్ధాలు కలిపి కానీ వాడచ్చు. నాలుగు టేబుల్ స్పూన్ల పసుపులో రెండు టీ స్పూన్ల బేకింగ్ సోడా, మూడు టేబుల్ స్పూన్ల కోకోనట్ ఆయిల్ కలపండి.

ఈ మిశ్రమం లో బ్రష్ ముంచి ఒకటి రెండు నిమిషాలు మృదువుగా బ్రష్ చేయండి. తరువాత కరిగించిన కొబ్బరి నూనె ని నోట్లో వేసుకుని ఒక నిమిషం పాటూ పుక్కిలించండి. ఇప్పుడు మౌత్ వాష్ చేసేసుకోండి. మొదటి వారం ఇలా చాలా సార్లు చేసి, తర్వాతా వారానికి ఒకటి, రెండు సార్లు చేయండి. అర గ్లాసు మంచి నీటిలో అర టీ స్పూన్ పసుపు వేసి కలపండి.

ఈ మిశ్రమం తో ఒక నిమిషం పాటూ పుక్కిలించి ఉమ్మేయండి. ఆ తరువాత మామూలు నీటితో మౌత్ వాష్ చేసుకోండి. ఇలా రోజూ చేయవచ్చు. పసుపు కొమ్ముని కొద్ది నిమిషాలు వేయించండి. ఇప్పుడు దాన్ని మెత్తగా పొడి చేయండి. అందులో నిమ్మ రసం, ఉప్పు కలపండి. ఈ పేస్ట్ ని పళ్ళ మీద అప్లై చేసి కొద్ది నిమిషాలు అలాగే వదిలేయండి. మౌత్ వాష్ చేసేయండి. వారంలో మూడు సార్లు ఇలా చేయండి.




# రేసు నుంచి తప్పుకున్న 'దేవకీ నందన వాసుదేవ'

తెలుగు అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు మేనల్లుడు.. ప్రముఖ పారిశ్రామికవేత్త జయదేవ్ గల్లా తనయుడు అశోక్ గల్లా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవకీ నందన వాసుదేవ జాంబిరెడ్డి, హనుమాన్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథనందిస్తుండగా.. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం విడుదలకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను నవంబర్ 14న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇదే రోజున టాలీవుడ్ నుంచి వరుణ్ తేజ్ మట్కాతో పాటు కోలీవుడ్ నుంచి సూర్య కంగువ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. దీంతో రెండు పెద్ద సినిమాల మధ్య ఈ సినిమా విడుదల కానుడటంతో మూవీపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని భావించిన మేకర్స్ తాజాగా మూవీ వారం రోజులకు వాయిదా వేశారు. ఈ సందర్భంగా కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ సినిమాలో అశోక్ గల్లా సరసన హీరోయిన్‌గా మాజీ మిస్ ఇండియా (2020) మానస వారణాసి నటిస్తుంది. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ (ఎన్ఆర్ఐ) ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రాఫర్ కాగా తమ్మిరాజు ఎడిటర్. ఇక కార్తికేయ హీరోగా అర్జున్ జంధ్యాల చివరగా డైరెక్ట్ చేసిన గుణ 369 బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సారి ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలని చూస్తున్నాడు అర్జున్ జంధ్యాల.

# అలాంటి పాత్రలకు దూరంగా ఉంటాను



హనీ బన్నీ' వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకువచ్చి అందరినీ మరోసారి ఆకట్టుకున్నారు నటి సమంత. సినిమాల్లో మహిళల పాత్రల గురించి తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. వారికి తక్కువ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళలకు గుర్తింపువచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు. "ప్రేక్షకులు అన్ని విషయాలను గమనిస్తారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుంది. నేను ఒక విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు దానికి సంబంధించిన పూర్తి బాధ్యత నాపై ఉంటుంది. అందుకే పాత్రలను ఎంచుకునే సమయంలో ఎన్నో విషయాల గురించి ఆలోచించి ఎంపిక చేసుకుంటా. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని భావిస్తున్నా. సినిమాల్లో కూడా రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు దూరంగా ఉంటాను. అలాగే నేను చేసే ప్రకటనల విషయంలోనూ ఆలోచిస్తాను. 'సిటడెల్: హనీ బన్నీ'లో నటించడం నాకు సవాలుగా అనిపించింది. హీరోకు సమానమైన పాత్ర. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేశా. కానీ, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తాయి. ఇలాంటి వాటికోసం నటీమణులు చాలామంది ఎదురుచూస్తున్నారు. నాకు ఎన్నో అవకాశాలు వచ్చినా.. కొన్నింటినే ఎంచుకున్నాను. నాకు వచ్చిన ఆఫర్లకు, నేను చేసిన సినిమాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది" అని సమంత చెప్పారు. సమంత నటించిన 'సిటడెల్: హనీ బన్నీ' ప్రస్తుతం 'అమెజాన్ ప్రైమ్ వీడియో' వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రియాంకా చోప్రా నటించిన హాలీవుడ్ సిరీస్ 'సిటడెల్'కు ఇది ఇండియన్ వెర్షన్. ఇందులో సమంత నటనపై సినీ ప్రముఖులు కూడా ప్రశంసలు కురిపించారు.

# ఈ ప్రయాణంలో ఆస్కార్ ఓ భాగం



'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' ఆస్కార్‌కు ఎంపిక కాకపోవడంపై దర్శకురాలు పాయల్ కపాడియా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సినీ ప్రయాణంలో ఆస్కార్ ఓ భాగమేనన్నారు. ఇక భారత్ నుంచి 'లాపతా లేడీస్' ఆస్కార్‌కి ఎంపిక కావడంపై ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' విషయంలో నేను నిరాశ చెందడం లేదు. ఈ చిత్రం నేను ఊహించిన దానికంటే మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. దీన్ని తెరకెక్కించడానికి నాకు చాలా సమయం పట్టింది. చిత్రీకరణ సమయంలో ఆర్థికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నా. అందుకే దీన్ని తెరకెక్కించడానికి ఐదు సంవత్సరాలు పట్టింది. ఇది నాకు డ్రీమ్ ప్రాజెక్ట్. ఈ చిత్రం కేన్స్‌లో బహుమతి గెలుచుకోవడమే నాకు బోనస్‌తో సమానం. ఇంతకు మించి ఏమీ ఆలోచించడం లేదు. భారత్ నుంచి ఏదో ఒక చిత్రం ఎంపిక కావడం ముఖ్యం. ఆస్కార్‌కు 'లాపతా లేడీస్' సరైన ఎంపిక. నేను ఆ చిత్రానికి అభిమానిని. దానికి ఆస్కార్ రావాలని కోరుకుంటున్నా. ఆస్కార్ ప్రయాణంలో మార్కెటింగ్ కూడా చాలా ముఖ్యం. నేను ఈ విషయంలో కూడా సిద్ధంగా లేను' అని ఆమె చెప్పారు.




# బాలీవుడ్‌లో సోలోగా వస్తున్న 'పుష్ప 2'

## రేసు నుంచి తప్పుకుంటున్న విక్కీ కౌశల్ 'ఛావా'?

అల్లు అర్జున్ అభిమానులకు గుడ్ న్యూస్. బాలీవుడ్‌లో పుష్ప 2 సోలోగా రిలీజ్ కాబోతున్నట్లు తెలుస్తుంది. బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ అల్లు అర్జున్‌కు పోటిగా వస్తున్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న తాజా చిత్రం పుష్ప 2. బ్లాక్ బస్టర్ మూవీ పుష్పకు సీక్వెల్‌గా రాబోతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఇదే రోజున బాలీవుడ్ నుంచి మరో ప్రెస్టీజియస్ మూవీ రాబోతున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఛావా ఈ సినిమాను డిసెంబర్ 06న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీంతో ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద తలపడబోతున్నట్లు తెలుస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం పుష్ప 2 సినిమాకు ఉన్న క్రేజ్‌కి ఛావా తగ్గినట్లు తెలుస్తుంది. పుష్ప, ఛావా రెండు ఒకేసారి విడుదల అయితే సింగిల్ స్క్రీన్ డిస్ట్రిబ్యూటర్లు అంతా పుష్ప సినిమాకే మొగ్గు చూపినట్లు తెలుస్తుంది. దీంతో ఛావా సినిమాకి ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. మరోవైపు కరోనా లాక్‌డౌన్ అనంతరం ఉత్తరాదిన మూతపడిన సింగిల్ స్క్రీన్ థియేటర్లు అన్ని పుష్ప సినిమాతోనే తెరచుకున్నాయి. దీంతో సింగిల్ స్క్రీన్ డిస్ట్రిబ్యూటర్లు అందరూ పుష్ప సినిమాకే ఓటు వేసినట్లు తెలుస్తుంది. ఇక ఛావా మేకర్స్ కూడా పుష్ప 2 కు ఉన్న పాపులారిటీని దృష్టిలో ఉంచుకుని విడుదలను వాయిదా వేయనున్నట్లు సమాచారం.

# 'జైలర్' దర్శకుడితో ఎన్టీఆర్ మూవీ.?



దేవరతో హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలకు ఒకే చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వార్ 2 సినిమాలో నటిస్తున్న తారక్ ఈ చిత్రం అనంతరం కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో మూవీ చేయబోతున్నాడు. ఈ చిత్రం డిసెంబర్‌లో షూటింగ్ ప్రారంభించనుంది. దీని తర్వాత మళ్లీ దేవర పార్ట్ 2 మొదలు పెట్టబోతున్నాడు తారక్. అయితే ఈ సినిమాలు లైన్‌లో ఉండగానే మరో క్రేజీ దర్శకుడితో తారక్ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. హిట్లు లేక సతమవుతున్నా తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌కు జైలర్ వంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు నెల్సన్ దిలిప్‌కుమార్‌తో తారక్ నెక్స్ట్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు సౌత్ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. జైలర్ వంటి సూపర్ హిట్ తర్వాత నెల్సన్ ఏ ప్రాజెక్ట్ పట్టాలెక్కించలేదు. రీసెంట్‌గా ఆయన నిర్మాతగా కవిన్ హీరోగా బ్లడీ బెగ్గర్ అనే సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా అనంతరం జైలర్ 2 సీక్వెల్ తెరకెక్కించేపనిలో ఉన్నాడు నెల్సన్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం నెల్సన్ తారక్ కోసం ఒక కథను రెడీ చేసినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# బీ కేర్ ఫుల్

-మొదటిపేజీ తరువాయి

ఒక కొత్త అనుభూతి కలిగిందన్నారు. శ్రీశైలం సమీపంలోని అక్కమహాదేవి గుహలు.. ట్రెక్కింగ్ కు ధ్యాన కేంద్రాలకు అనుకూలంగా ఉందన్నారు. తిరుపతి, శ్రీశైలం ప్రశాంతమైన ప్రదేశాలన్నారు. శ్రీశైలంలో రథోత్సవానికి ఇబ్బందులు లేకుండా రోడ్ల విస్తరణ...రింగ్ రోడ్డు నిర్మాణం చేశామన్నారు. కమిటీ వేసి మాస్టర్ ప్లాన్ లో భాగంగా శ్రీశైలంను దివ్య క్షేత్రం పర్యాటక కేంద్రంగా ఏర్పాటుకు శ్రీకారం చుడతామన్నారు.

రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి, రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి, ఉపాధి, ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలనూ ఉపయోగించుకోవాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలి.. సంపద సృష్టి జరగాలి.. అప్పుడే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే ఆ ఆదాయాన్ని పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు అవకాశముంటుంది. అసలు సంపదే లేకుంటే అప్పులు చేసి అరకొర సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తే అది శాశ్వతం కాదు. ఇదే మాట అప్పుడూ చెప్పాను. ఇప్పుడూ అదే చెబుతున్నాను. నేటి ఆధునిక టెక్నాలజీని పూర్తిగా వినియోగించుకొని జీరో పావర్టీకి కృషిచేసి.. పేదలను కూడా పైకి తీసుకురావొచ్చు. ఒక ప్రభుత్వ విధానం వల్ల ప్రస్తుత తరాలతో పాటు భావితరాల భవిష్యత్తును మార్చేందుకు అవకాశముంటుంది. 25 ఏళ్ల ముందే నేను ఐటీని ప్రమోట్ చేశాను. దీనివల్ల అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులకొస్తోంది.

సీ-ప్లేన్‌తో ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు..

ప్రధాని నరేంద్ర మోదీగారుకూడా సీ-ప్లేన్ అభివృద్ధికి ముందుకొచ్చారని ముఖ్యమంత్రి వెల్లడించారు. నేనూ ప్రయత్నం చేశాను. మామూలుగా విమాన ఛార్జీలు ఎంతుంటాయో అదే విధంగా సీ-ప్లేన్ ఛార్జీలు కూడా ఉండే స్థాయికి తేగలిగితే ఈ రంగానికి మంచి భవిష్యత్తు ఉంటుంది. సీ-ప్లేన్‌కు ఎక్కడా విమానాశ్రయాలు అవసరం లేదు. 934 కి.మీ. మేర మనకు తీరప్రాంతం ఉంది. పక్కనే నగరాలున్నాయి. సీ-ప్లేన్ సహాయంతో పనులను చక్కబెట్టుకునే పరిస్థితి ఉంటుంది. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీ-ప్లేన్ ద్వారా ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు ఏర్పాటుచేసుకునే పరిస్థితి వస్తుంది. దానికి మనం కృషిచేయాల్సిన అవసరముంది. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా హైదరాబాద్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు తీసుకొచ్చాం. ఈరోజు ఆ విమానాశ్రయం వల్ల 18-20 శాతం వృద్ధిరేటు పెరిగే పరిస్థితి వచ్చింది. దేశంలో 800 ఫ్లయిట్లు ఉన్నాయి.. 275 హెలికాప్టర్లు ఉన్నాయి. ఈరోజు రామ్మోహన్ నాయుడుకు ఒకటే చెబుతున్నా. రాబోయే ఏడాది కాలంలో పది స్లీ-ప్లేన్స్ అభివృద్ధి చేయండి.. ఒకటి, రెండు సీ-ప్లేన్‌లను ఇక్కడే వాడుకునేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చాను. ఒకప్పుడు మొత్తం మనమే చేయాలనేది విధానం.. ఇప్పుడు ప్రభుత్వ విధానం.. మనం ఒక పాలసీ ఇస్తే ప్రైవేటు వ్యక్తులు వచ్చి పెట్టుబడులు పెట్టి సంపద సృష్టించే పరిస్థితికి వచ్చారు. దీన్నే మనం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానం అన్నాం. రోడ్లు వచ్చినా, విమానాశ్రయాలు వచ్చినా, విద్యుత్ వచ్చినా, అనేక మౌలిక వసతులు వచ్చినా అన్నీ పీపీపీలో వచ్చే పరిస్థితి వచ్చింది. భూసార స్థాయిని కూడా డ్రోన్లు ద్వారా, శాటిలైట్ల ద్వారా తెలుసుకునే పరిస్థితి వస్తుంది. పంట ఎంత వస్తుందో డ్రోన్ల ద్వారా అంచనా వేసి.. కోతలకు, మార్కెటింగ్‌కు ముందుగానే ఏర్పాట్లు చేసుకునే పరిస్థితి వస్తుంది. నాలెడ్జ్ ఎకానమీలో పెను మార్పులు వచ్చాయి. ఇంకా వస్తాయి. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. స్మార్ట్ వర్క్ వల్ల పదిరెట్లు ఎక్కువ పనిచేసే అవకాశం వస్తుంది. రియల్‌టైమ్ డేటాతో విప్లవాత్మక ప్రయోజనాలు ఉంటాయి. భవిష్యత్తులో ఏ నిర్ణయమైనా 80 శాతం కచ్చితత్వంతో తీసుకుంటే ఆ నిర్ణయం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. టూరిజం వల్ల వైట్ కాలర్ జాబ్స్ వస్తాయి.

టూరిజానికి ఇండస్ట్రియల్ స్టేటస్ ఇచ్చాం. త్వరలోనే విధానం వస్తుంది. మంచి హోటళ్లు తీసుకొస్తాం. ఆతిథ్యానికి ప్రాధాన్యం ఇస్తాం. కోనసీమ, అరకు వంటి సుందర ప్రాంతాలు ఉన్నాయి. అరకులో ప్రకృతి సోయగాలను చూస్తూ కాఫీ తాగితే వచ్చే అనుభవం పారిస్‌లో రాదని చెబుతున్నా. రాష్ట్రంలో లా అండర్ ఆర్డర్ సమస్య ఉంటే టూరిజం రాదు. రౌడీలుంటే ఈ ప్రాంతానికి ఎవరూ రారు. ప్రశాంతమైన వాతావరణం ఉంటే ఆ ప్రశాంతమైన వాతావరణం కోసం ప్రపంచం మొత్తం వచ్చే పరిస్థితి వస్తుంది. పరిశ్రమలు వస్తాయి. మన భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు.

మార్చి నుంచి..

సున్నిపెంటను తిరుపతి నివాస యోగ్యంగా చేస్తామని స్పష్టం చేశారు. గండికోట.. ప్రపంచంలో టాప్ టెన్ టూరిజం ప్రదేశాల్లో ఒకటి అని.. గండికోటలో సీ ప్లేన్ ఆపరేషన్లు ఉంటాయని తెలిపారు. మార్చి నుంచి సీ ప్లేన్ సర్వీసు సేవలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అరకు, లంబసింగి, కాకినాడ కలిపితే టూరిజంగా అభివృద్ధి చేస్తే ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందుతుందన్నారు. మనం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇతరులే మన దగ్గరకు వచ్చేలా టూరిజం డెస్టినేషన్ కు ప్రాధాన్యత ఇస్తామన్నారు. టూరిజం డెవలప్ చేస్తే ఫైవ్ స్టార్ హోటల్లు, హౌసెస్ వస్తాయని..




ఎకానమీ పెరుగుతుందని వివరించారు.

డ్రోన్ హబ్ గా ఓర్వకల్లు..

ఐదేళ్లలో వ్యవస్థలను జగన్ నాశనం చేశారని.. నిధులను డైవర్ట్ చేసి టోటల్ గా రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం సహకారం వల్ల రాష్ట్రం వెంటిలేటర్ నుంచి బయటపడిందన్నారు. పెన్నా, గోదావరి, వంశధార నదులు కలిపి రాయలసీమకు నీళ్లు తీసుకొస్తే.. బిగ్ ఛేంజర్ అవుతుందని వ్యాఖ్యానించారు. త్వరలోనే గుడ్ న్యూస్ వింటారని.. రాయలసీమలో అపారమైన వనరులు ఉన్నాయని.. వాటినన్నిటినీ ఉపయేగించుకుంటామని అన్నారు. ఓర్వకల్లును డ్రోన్ హబ్ గా చేసి ప్రపంచ దేశాలకు డ్రోన్ లు ఎగుమతి చేసేలా చేస్తామన్నారు.

వార్నింగ్..

ఆడ పిల్లల జోలికి వస్తే తమ ప్రభుత్వం ఏ మాత్రం సహించదన్నారు. పోలీసులు తోక జాడిస్తే అదే లాస్ట్ రోజు అవుతుందని.. ఫేక్ అకౌంట్లతో సభ్యత సంస్కారం మరిచిపోయి ప్రవర్తిస్తే ట్రీట్మెంట్ వేరేలా ఉంటుందని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వైసీపీ వాళ్ల ఆడ బిడ్డల జోలికి వచ్చినా వదిలి పెట్టమని వార్నింగ్ ఇచ్చారు. బాబాయ్ ని చంపి గుండెపోటు అంటే తాను కూడా నమ్మానన్నారు. నారాసుర రక్త చరిత్ర అని తనపై బురద చల్లారని.. ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న నేను వారిని లోపలేసుంటే అప్పుడే అన్ని నిజాలు బయటపడేవన్నారు. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటాం... ఆడబిడ్డల జోలికి వస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. నేను ఒక నిర్ణయం తీసుకున్నానంటే ఎంత కఠినంగా ఉంటానో మీకు తెలుసు... 95 సీఎం అంటే ఏంటో ఇంకా కొంతమందికి అర్థం కావడంలేదు... అప్పటికింకా వీళ్లు పుట్టి ఉండరు... ఒకవేళ పుట్టినా గోలీలు ఆడుకుంటూ ఉంటారు... అందుకే 1995 సమయంలోని కాక వీళ్లకు తెలియదు అని వ్యాఖ్యానించారు. రౌడీయిజాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించలేది లేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

“తల్లి, చెల్లి అంటే ఏమాత్రం గౌరవం లేని వ్యక్తి జగన్. మాకు సభ్యత, సంస్కారం ఉన్నాయి. అయితే మృగాలను ఎలా నిలువరించాలో మాకు తెలుసు. రౌడీలు, గూండాల ఆటలు నా దగ్గర సాగవు. సోషల్ మీడియాలో ఇష్టానుసారం అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని గుర్తించాలి. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే వదిలిపెట్టేది లేదు” అని స్పష్టం చేశారు.

## అమరావతిలో సీప్లేన్ డెమో మనందరికీ గర్వకారణం

-మొదటిపేజీ తరువాయి

ఎదురైన సమస్యలను పరిష్కరించి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సలహాలు, సూచనలతో ప్రస్తుతం సీప్లేన్ డెమోను రీలాంచ్ చేస్తున్నట్లు వివరించారు. ఈమేరకు విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీప్లేన్ డెమో కార్యక్రమానికి కేంద్ర మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... చంద్రబాబు ఆశీస్సులతో తాను కేంద్ర మంత్రి కావడం, సివిల్ ఏవియేషన్ శాఖ బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ రంగంలోని అవకాశాలన్నింటినీ ఉపయోగించి భారతదేశాన్ని సివిల్ ఏవియేషన్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని చంద్రబాబు తనకు సూచించారన్నారు. ఆయన సూచనలతో ఛాలెంజింగ్ గా పనిచేయాలని తన శాయశక్తులా కృషిచేస్తున్నట్లు వివరించారు. సివిల్ ఏవియేషన్ అంటే కేవలం ఎయిర్ పోర్టులు, ఎయిర్ ప్లేన్స్ మాత్రమే కాదని మంత్రి గుర్తుచేశారు. ఎయిర్ పోర్టులు లేనిచోట కొత్త వాటిని నిర్మించడం కొంత కష్టమైన పని అని, దీనికి అవసరమైన భూసేకరణ కష్టంగా మారిందని చెప్పారు. ఈ క్రమంలోనే సీప్లేన్ ద్వారా ప్రయాణికులను చేరవేసే ప్రత్యామ్నాయం ఆలోచించినట్లుతెలిపారు. మన దేశంలోని ఓ చిన్న జిల్లా పరిమాణంలో ఉండే మాల్దీవులలో వందలాది సీప్లేన్ లు నిత్యం ఎగురుతున్నాయని చెప్పారు. మాల్దీవులతో పోలిస్తే భారతదేశంలో సీప్లేన్లకు ఎంతో పొటెన్షియల్ ఉందని వివరించారు. ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు సూచనలతో సీప్లేన్ లాంచింగ్ లో ఎదురవుతున్న సమస్యలపై నిపుణులతో చర్చించామన్నారు. అవరోధాలను అధిగమించి, నిపుణుల మార్గదర్శకాలతో ఈ రోజు అమరావతిలో సీప్లేన్ డెమో లాంచ్ చేస్తున్నామని మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఎక్కడెక్కడి నుంచో ఈ కార్యక్రమానికి వచ్చారని, వారందరికీ ధన్యవాదాలు అని మంత్రి చెప్పారు.

### చంద్రబాబుపై పొగడ్తల వర్షం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తన ప్రసంగంలో ఏపీ సీఎం చంద్రబాబుపై పొగడ్తల జుల్లు కురిపించారు. ఆకాశంలో చంద్రుడు ఉంటే భూమికి పున్నమి వెలుగు అని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు వల్ల వెలుగు అని అన్నారు. చంద్రబాబు తన ఆలోచనలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసే గొప్ప నాయకుడని, ఆయన శిష్యుడ్ని కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. చంద్రబాబుతో కలిసి పనిచేయడమంటే జెట్ స్పీడ్ తో ముందుకు వెళ్లడమేనని, ఆయనను అందుకోవడం అంత తేలిక కాదని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సీప్లేన్ డెమో లాంచింగ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని ఇంత చక్కగా నిర్వహించడం సంతోషకరమని రామ్మోహన్ నాయుడు చెప్పారు.

## రాష్ట్రానికి పెనుముప్పుగా డ్రగ్స్

-మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్ మాఫియా, గంజాయి సాగు, సంబంధిత నేర కార్యకలాపాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కొంతకాలం క్రితం విశాఖపట్నంలో సీజ్ చేసిన డ్రగ్స్ లింకులు విజయవాడలోని ఒక వ్యాపార సంస్థలో తేలాయి. ఇలాంటివి ఇంకా చాలా ఉన్నాయి. గత పాలనలో డ్రగ్ మాఫియా బాగా అభివృద్ధి చెందింది. నేరగాళ్లను కట్టడి చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. దీనికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరం” అని జనసేనాని ట్వీట్ చేశారు. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్



-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా వైసీపీ కార్యకర్త తప్పుడు పోస్టులు పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు చట్టం ప్రకారం వ్యవహారించాలని అన్నారు. తాము ఫిర్యాదు చేస్తే కనీసం రసీదు ఇవ్వలేదని.. సంతకం పెట్టి కూడా కొట్టేశారని మండిపడ్డారు అక్రమ అరెస్టులపై న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు. విశాఖపట్నంలో పట్టుబడిన డ్రగ్స్ కంటైనర్ వెనుక ఎవరున్నారనేది తేల్చాలని అన్నారు. ఇప్పటికి జగన్‌పై ఆరోపణలు చేయడం సరికాదని చెప్పారు. తప్పు చేస్తే చర్యలు తీసుకోండి. కావాలని ఇబ్బందులు పెడితే వదిలే ప్రసక్తే లేదని గుడివాడ అమర్నాథ్ హెచ్చరించారు.

## నేడు ఒక అద్భుతం ఆవిష్కృతమైంది



ఏపీ టూరిజం చరిత్రలో నేడు మరో కీలక ఘట్టం నమోదైంది. సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు విజయవాడ నుంచి శ్రీశైలంకు సీప్లేన్ సర్వీస్ ను ప్రారంభించారు. ఈ డెమో కార్యక్రమంలో ఏపీ టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇవాళ ఇక అద్భుతాన్ని ఆవిష్కరించిన సందర్భం అని అభివర్ణించారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల కాలంలోనే, నిరంతరం అనేక సంస్కరణలు చేపడుతూ... సంక్షేమాన్ని, అభివృద్ధిని ఏకకాలంలో ముందుకు తీసుకెళుతున్న సీఎం చంద్రబాబు కీర్తికిరీటంలో ఈ సీప్లేన్ ఒక కలికితురాయి అని పేర్కొన్నారు. “మనం జలయానం చేశాం, ఆకాశ యానం చేశాం... ఇవాళ మనం జలంతో పాటు, ఆకాశంలోనూ ప్రయాణించే వినూత్న కార్యక్రమం ప్రారంభించుకున్నాం. జలమార్గం ద్వారా ఆకాశమార్గంలోకి ప్రయాణించడం అనే ఈ సీ ప్లేన్ కార్యక్రమాన్ని ఆవిష్కరించడం కేంద్ర విమానయాన శాఖకు, ఏపీ టూరిజం శాఖకు గర్వకారణం. ఏపీకి 974 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీర ప్రాంతం ఉంది. కృష్ణా, గోదావరి, పెన్నా వంటి జీవనదులు మనకున్నాయి. దాంతో పాటు అటవీప్రాంతం, ప్రకృతి రమణీయత ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. కానీ గడచిన ఐదేళ్లలో ఏపీ పర్యాటక రంగాన్ని సమూలంగా నాశనం చేసిన ఒక దుర్మార్గమైన ప్రభుత్వాన్ని చూశాం. ఇవాళ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో, ఆయనకు సహకారంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో... ఏపీ టూరిజంను మళ్లీ పట్టాలెక్కించేందుకు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా సహకారం అందిస్తున్నారు. ఈ సీ ప్లేన్ కార్యక్రమాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం” అని వివరించారు.

# పదవుల పండగ!

-మొదటిపేజీ తరువాయి

అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ )గా నియమించారు. అదేవిధంగా శాసన మండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్ (టీడీపీ)కి అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( మైనార్టీ అఫైర్స్ )గా నియమిస్తూ క్యాబినెట్ ర్యాంక్ హోదా కల్పించారు. అదేవిధంగా ఏపీ శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కూడిపూడి సత్తిబాబు ( రాజమండ్రి - టిడిపి), ఏపీ గవర వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - మాల సురేంద్ర ( అనకాపల్లి - టిడిపి ), ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ రోనంకి కృష్ణం నాయుడు ( నరసన్నపేట - టిడిపి ), ఏపీ కొప్పుల వెలమ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్- పీవీజీ కుమార్ ( మాడుగుల - టిడిపి ), ఏపీ కురుబ - కురుమ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - దేవేంద్రప్ప ( ఆదోని - టిడిపి ), ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - ఆర్ సదాశివ ( తిరుపతి - టిడిపి ), ఏపీ రజక వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - సావిత్రి ( అడ్వొకేట్ - బీజేపీ ),

ఏపీ తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - పాలవలస యశస్వి ( శ్రీకాకుళం - జనసేన ), ఏపీ వాల్మీకి - బోయ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కపట్రాల సుశీలమ్మ ( బోజమ్మ ) ( ఆలూరు - టిడిపి )ను నియమించారు. ఏపీ వన్యకుల క్షత్రియ ( వనేరెడ్డి, వన్నికాపు, పల్లి కాపు, పల్లి రెడ్డి) కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - సి ఆర్ రాజన్ ( చంద్రగిరి -టిడిపి), ఏపీ యాదవ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - నరసింహ యాదవ్( తిరుపతి - టిడిపి ), ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిలకలపూడి పాపారావు ( రేపల్లె - జనసేన), ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వీరంకి వెంకట గురుమూర్తి ( పామర్రు - టిడిపి ), ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ - గండి బాబ్జి ( పెందుర్తి - టిడిపి), ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ విజయవాడ - మంజులా రెడ్డి రెంటిచింతల - ( మాచర్ల - టిడిపి), ఏపీ స్టేట్ బయో - డైవర్సిటీ బోర్డు - నీలాయపాలెం విజయకుమార్ (తిరుపతి - టిడిపి ), ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ - జీవి రెడ్డి ( మార్కాపురం - టిడిపి ), ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ - మన్నవ మోహన్ కృష్ణ ( గుంటూరు వెస్ట్ టిడిపి ), ఏపీ కల్చరల్ కమిషన్ - తేజస్వి పొడపాటి ( ఒంగోలు - టిడిపి), ఏపీ ఎన్విరాన్మెంట్ మ్యానేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - పొలంరెడ్డి దినేష్ రెడ్డి ( కోవూరు - టిడిపి ), ఏపీ ఫారెస్ట్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - సుజయ్ కృష్ణ రంగారావు ( బొబ్బిలి - టిడిపి ), ఏపీ గ్రంధాలయ పరిషద్ - గోనుగుంట్ల కోటేశ్వర రావు ( నరసరావుపేట - టిడిపి ), ఏపీ ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - దేగల ప్రభాకర్ ( గుంటూరు ఈస్ట్ - టిడిపి ), ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ( కేకే చౌదరి - కోడూరు - టిడిపి ), ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిల్లపల్లి శ్రీనివాస రావు ( జనసేన ), ఏపీ రోడ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - ప్రగడ నాగేశ్వర రావు ( యలమంచిలి - టిడిపి ), ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ - మరెడ్డి శ్రీనివాస రెడ్డి ( ఒంగోలు - టిడిపి ), ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవెలప్మెంట్ అథారిటీ - ఆనం వెంకట రమణా రెడ్డి ( నెల్లూరు రూరల్ - టిడిపి ), ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ - రఘురామ రాజు గొట్టిముక్కల ( విజయవాడ సెంట్రల్ - టిడిపి ), ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ - సావల దేవదత్ (తిరువూరు - టిడిపి ), ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ - రావి వెంకటేశ్వర రావు ( గుడివాడ - టిడిపి ), ఏపీ ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ - కావాలి గ్రీష్మ ( రాజాం - టిడిపి ) ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు చైర్మెన్ ( దోన్ను దొర - టిడిపి( విజయనగరం జోన్ ) , రెడ్డి అప్పల నాయుడు - జనసేన( విజయవాడ జోన్ ), సురేష్ రెడ్డి - బీజేపీ( నెల్లూరు జోన్ ) , పోలా నాగరాజు - టిడిపి ( కడప జోన్ ), ఏపీ హ్యాండ్ లూమ్ కోపరేటివ్ సొసైటీ - సజ్జా హేమలతా ( చీరాల - టిడిపి )లను నియమించారు. వీరితో పాటు ఏపీ నాటక అకాడమీ - గుమ్మడి గోపాల కృష్ణ ( పామర్రు - టిడిపి ), ఎన్టీఆర్ వైద్య సేవ - సీతారామ సుధాకర్ ( విశాఖపట్నం సౌత్ - టిడిపి ), స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ - కొమ్మారెడ్డి పట్టాభి రామ్ ( విజయవాడ వెస్ట్ - టిడిపి ), అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - స్వామినాయుడు ఆలాడ ( అమలాపురం - టిడిపి ), అనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - టి.సి. వరుణ్ - అనంతపూర్ - జనసేన ), అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - రూపానంద రెడ్డి ( కోడూరు - టిడిపి ), బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సలగల రాజశేఖర్ బాబు ( బాపట్ల - టిడిపి ), బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తెంటు లక్ష్మి నాయుడు ( బొబ్బిలి - టిడిపి ), చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కే. హేమలత ( చిత్తూరు - టిడిపి ), కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తుమ్మల రామస్వామి ( కాకినాడ - జనసేన ), కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సోమిశెట్టి వెంకటేశ్వర్లు ( కర్నూలు - టిడిపి ), మచిలీపట్టణం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - మట్టా ప్రసాద్ ( మచిలీపట్నం - బీజేపీ ), నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ( నెల్లూరు రూరల్ - టిడిపి ), రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - బోడ్డు వెంకటరమణ చౌదరి ( రాజానగరం - టిడిపి), శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోరికన రవికుమార్ ( శ్రీకాకుళం - జనసేన ), విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ - ప్రణవ్ గోపాల్ ( విశాఖపట్నం ఈస్ట్ ), ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ - ముస్తాక్ అహ్మద్ ( నంద్యాల టిడిపి ), ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - డి. రాకేష్ ( విజయవాడ వెస్ట్ - టిడిపి), ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వి. సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి ) ( భీమవరం - జనసేన ), ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కొత్తపల్లి సుబ్బారాయుడు ( నరసాపురం - జనసేన), ఏపీ మాదిగ వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఉండవల్లి శ్రీదేవి ( తాడికొండ - టిడిపి ), ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ( ఒంగోలు - జనసేన ), ఏపీ గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ - కిదారి శ్రావణ్ ( అరకు వ్యాలీ - టిడిపి ) లను నియమించారు.

## వైసీపీకి మరో షాక్.. బీజేపీలోకి కన్నబాబు?

**ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీతో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్న కన్నబాబు**

**జిల్లా అధ్యక్ష పదవి అప్పగించినా అదే తీరు**

**బీజేపీలో చేరేందుకు ఢిల్లీ స్థాయిలో మంతనాలు**

సార్వత్రిక ఎన్నికల్లో దారుణ పరాభవం తర్వాత వైసీపీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. తాజాగా, కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు పార్టీని వీడేందుకు సిద్ధమైనట్టు వార్తలు వస్తున్నాయి. ఓటమి తర్వాత ఆయన పార్టీతో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. క్యాడర్‌కు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత కన్నబాబుకు జగన్ జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినప్పటికీ ఆయన మాత్రం పెద్దగా క్రియాశీలంగా కనిపించడం లేదు. మీడియా ముందుకు కూడా రావడం లేదు. వైసీపీకి భవిష్యత్తు లేకపోవడంతో పార్టీ మారాలని నిర్ణయించుకున్నారని, టీడీపీ, జనసేన పార్టీల్లో చేరే అవకాశం లేకపోవడంతో జాతీయ పార్టీ అయిన బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు ఢిల్లీ స్థాయిలో మంతనాలు జరుపుతున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794